వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
శనివారం 06, ఆగష్టు 2022 | 16 పేజీలు

# మత్తడి నీటితో పంట నష్టపోతున్నాం

రామప్ప చెరువు మత్తడి లోతు పెంచవద్దు

చెరువు మత్తడి వద్ద నిరసన తెలిపిన రైతులు



16వ పేజీలో...

# మైనింగ్.. మర్డర్

వీడిన మిస్టరీ

- హత్య కేసును చేధించిన పోలీసులు
- సుఫారీ హత్యలో మైనింగ్ వివాదాలే కారణం
- నర్సంపేట వ్యాపారే సూత్రదారి
- సుఫారీ గ్యాంగ్‌కు రూ.30 లక్షలు చెల్లింపు
- పోలీసుల అదుపులో పలువురు నిందితులు
- హత్యకు వినియోగించిన కారు స్వాధీనం
- నేడో,రేపో మీడియా ముందు వివరాలు వెల్లడించనున్న పోలీసులు

ములుగు జిల్లా మల్లంపల్లి పందికుంట సమీపంలో ఆగస్టు 1న న్యాయవాది హత్యకు గురైన విషయం విధితమే. ఈ కేసును సవాలుగా తీసుకున్న ములుగు పోలీసులు అతి తక్కువ సమయంలోనే చేధించారు. హత్యకు కారణం మైనింగ్ భూ వివాదాలే ప్రధాన కారణంగా తెలుస్తుంది. సుమారు 50 మంది అనుమానితులను వివిధ కోణాల్లో విచారించిన పోలీసులు హత్యానేరంలో మైనింగ్ వ్యాపారంతో పాటు, నర్సంపేటలో రైస్ మిల్లు వ్యాపారం చేసుకొనే ఓ వ్యక్తే ఇందులో ప్రధాన నిందితుడిగా పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు గా సమాచారం. ఈ హత్య సుఫారీ గ్యాంగ్‌కు సుమారు 30 లక్షల రూపాయలు ఇచ్చి కిరాయి హంతకులతో మల్లారెడ్డిని హత్య చేయించినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు గా తెలుస్తుంది. నేడో రేపో నిందితులను అరెస్టు చేసి మీడియా ముందుకు తీసుకురానున్నారు. ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :

2 లో..

# తీజ్ వేడుకలు ప్రారంభం

- 9 రోజుల సంబరాల పండుగ వచ్చేసింది
- డప్పుల మోతలు, తండంత కేరింతలు
- ఆడబిడ్డల ఆటపాటలు
- అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధాలు
- భక్తి భావంతో గిరిజనులు జరుపుకునే వేడుక తీజ్

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త : ప్రతి గిరిజన తండాలో తీజ్ పండుగతో కళకళలాడుతుంది. తరతరాలుగా వస్తున్న సాంస్కృతిక సంప్రదాయంగా ఈ తీజ్ పండుగను లంబాడీలు ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ పండుగను బతుకమ్మతో పోలి ఉంటుంది. తీజ్ పండుగను 9 రోజుల పాటు పూజించి నిమజ్జనం చేస్తారు. ఈ ఉత్సవాలను తండాలోని ముఖ్యంగా పెళ్లికాని ఆడ పిల్లలే జరుపుతారు. వీరికి తండా పెద్దలు, సోదరులు సహకరించడమే కాకుండా వర్షాకాలం ప్రారంభంలో కనిపించే ఎర్రని ఆరుద్ర పురుగును తీజ్ అంటారు. గోధుమ మొలకలను తీజ్‌గా పిలుస్తారు.

2 లో..





2వ పేజీలో...

# స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్వతంత్ర భారత వజ్రోత్సవాలను అధికారులు సమన్వయంతో చేపట్టి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి హెచ్. శివలింగయ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 8వ తేదీనుంచి 22వ తేదీ వరకు 15రోజులపాటు నిర్వహించనున్న స్వాతంత్ర భారత వజ్రోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన హైదరాబాద్‌లో స్వాతంత్ర భారత వజ్రోత్సవాలు ప్రారంభించడం జరుగుతుందని, 9వ తేదీన జిల్లాలో ఇంటింటికి జాతీయ పతాకంలు పంపిణీచేస్తూ



8వ పేజీలో...

# 50 వసంతాలు పూర్తి చేసుకున్న నన్నపనేని

- అంబరాన్నంటిన తూర్పు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

# మైనింగ్ మర్డర్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రముఖ న్యాయవాది మూలగుండ్ల మల్లారెడ్డి హత్య మిస్టరీని ములుగు పోలీసులు చేధించారు. ములుగు జిల్లా కేంద్రానికి కేవలం 11 కిలో మీటర్ల దూరంలో 163 జాతీయ రహదారిపై ఈ నెల 1న రాత్రి 7.30 గంటల సమయంలో నాటకీయ ఫక్కీలో కత్తులతో అతి కిరాతకంగా నరికి చంపి కారులో పరారయ్యారు. విషయం తెలుసుకున్న ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ నేతృత్వంలో ములుగు ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకాన్, ములుగు సిఐ గుంటి శ్రీధర్ సంఘటన స్థలానికి చేరుకొని క్లూస్ సేకరించి, నిందితుల కోసం నాలుగు పోలీసు బృందాలను వేసి గాలింపు చర్యలు చేపట్టారు. మల్లంపల్లి, నర్సంపేట, నారక్కపేట గ్రామానికి చెందిన ఓ విలేకరితో పాటు సుమారు 50 మంది వ్యక్తులను విచారించారు. ప్రధానంగా నర్సంపేట గ్రామానికి చెందిన ఓ మైనింగ్, రైస్ మిల్లు వ్యాపారి ఈ హత్యకు ప్రధాన సూ త్రదారిగా పోలీసులు నిర్ధారించారు. సదరు వ్యాపారీ రాయలసీమకు చెందిన కిరాయి హంతకులకు సుమారు 30 లక్షల రూపాయలు ఇచ్చి మల్లారెడ్డిని పథకం ప్రకారం హత్య చేయించినట్లుగా సమాచారం. హత్య అనంతరం అదే కారులో పరారై మల్లంపల్లి నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన కారును వదిలి వెళ్లి ఓ విలేకరి ఇంట్లో తల దాచుకొని వెళ్లి పోయారు. నిందితులు హత్య చేయడానికి వినియోగించిన కారును రహదారి ప్రక్కన వదిలి పోగా పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో మల్లారెడ్డి హత్యలో అదుపులోకి తీసుకున్న నిందితులను నేడో రేపో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు.

# తీజ్ వేడుకలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

బతుకమ్మను పూలతో అలంకరించినట్లే తీజ్‌లో గోధుమ మొలకలను పూజించటం లంబాడీల ఆనవాయితీ. పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్లలకు పెళ్లి అయితే వచ్చే ఏడాదికి ఇంట్లో ఉండాలనే ఉద్దేశ్యంతో తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. పెద్దవాళ్ల ఆశీస్సులను తీసుకుంటూ వర్షాకాలం ప్రారంభమైన నాడు మరియు పూర్తయిన తర్వాత ఈ పండుగను చేసుకుంటారు. సీత్ల భవాని (లంబాడీ దేవత) పూజ ముగించిన తర్వాత తీజ్ వేడుకలను జరుపుకుంటారు. ఆడపిల్లలంతా కలిసి ప్రతి ఇంటికి వెళ్లి పెద్దవాళ్ల ఆశీర్వాదాలు తీసుకున్న తర్వాత అనుమతి కోసం తండాకు చెందిన పెద్దమనిషి నాయక్ దగ్గరకు వెళతారు. తండాలో ఎలాంటి శుభకార్యం జరిగినా పెద్దమనిషి అనుమతి తప్పనిసరిగా తీసుకుంటారు. గిరిజన తండాల్లో కట్టుబాట్లు అనుమతి పొందిన తర్వాతనే పనులను మొదలుపెడతారు. ఆడపిల్లలు విరాళం కోసం ఇంటింటికీ తిరుగుతారు. ఉత్సవాలకు కావలసిన గోధుమలు, శనిగలు, ఇతర సామాగ్రిని తీసుకువచ్చి సాయంకాలం లోపు గోధమలను నానబెట్టి తీజ్‌లను మొలకెత్తడానికి ఆడపిల్లలు, వారి సోదరులు బుట్టలను అల్లుతారు. అడవిలో దొరికే దుసేరు తీగ ఈ బుట్టలకు వాడతారు. గోధుమలను నానబెట్టే క్రమంలో ఎంతో పవిత్రంగా ఉంటూ పుట్టమట్టి తెచ్చి అందులో మేక ఎరువును కలిపి లంబాడీ దేవతల పేర్లతో తండా నాయకుని చేత ఎరువుని కలిపిన మట్టిని పోస్తారు. నానబెట్టిన గోధుమలను చల్లిస్తారు. తీజ్ ఉత్సవాలలో దేవుని కోసం చేసే ప్రతి కార్యం పాటతోనే సాగుతుంది. తండాలో ప్రతి ఆడపిల్ల తీజ్ బుట్టను పెడుతూ బుట్టలన్నీ ఒకేచోట ఉండేందుకు ఇంటిముందు పందిరి వేసి దానిపై ఏర్పాటుచేస్తారు. ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు మూడు సార్లు బుట్టలపై నీళ్లు చల్లుతారు. బంజారా లంబాడీలు సేవాభాయాను తమ దైవంగా భావిస్తారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా జరుపుకునే ఈ తీజ్ ఉత్సవం 9 రోజులు అమ్మాయిలకు అగ్ని పరీక్ష. ఉప్పు, కారం లేని భోజనం తినాలి. ఎంతో పవిత్రంగా ఉండి భక్తిశ్రద్ధలతో దేవతలను పూజించి తండా నుండి బయటకు వెళ్లకుండా మాంసాహారం తినకుండా, బావి నుండి తెప్పించిన నీరునే త్రాగి నేలపైన పడుకుంటారు. డప్పు చప్పులు చేస్తూ ఆనందోత్సవాల నడుమ బిందెలను నెత్తిపై పెట్టుకొని నిలబడాల్సిందే.

**మా పండుగకు గుర్తింపు కావాలి : సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్**

మాకు ప్రత్యేకమైన భాష, ఆచారం, సంస్కృతి సాంప్రదాయాలు ఉన్నాయి. అనేక సంవత్సరాలుగా సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నాయి. కానీ ప్రభుత్వం గుర్తించడం లేదు. తీజ్ పండుగను జరుపుకోవడం కోసం ప్రత్యేక తేదీని ఆగస్టు మాసంలో ప్రకటించాలి. లంబాడీ గిరిజనులు జరుపుకునే పండుగలను ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవాలి.

# స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ నిబంధనలు చేయాలన్నారు. పదవ తేదీన అధికారులందరూ మహోత్సవంలో పాల్గొనాలని, విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. 11వ తేదీన ఫ్రీడమ్‌రన్ ఏర్పాటు చేయాలని జిల్లా క్రీడాధికారికి సూచించారు. 12న జాతీయ సమైక్యత భావాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రక్షాబంధన్ చేపట్టాలని, లోకల్ టీవీ ద్వారా ప్రచారం చేయాలని డీపీఆర్వోను ఆదేశించారు. 13న జాతీయ పతాకాలతో ప్లకార్డులతో గ్రామాలలో ర్యాలీలు నిర్వహించాలని, బెలూన్స్ ఎగురవేయాలని తెలియచేశారు. 14వ తేదీన తెలంగాణ సాంస్కృతిక సారథులచే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపనున్నామని, 16న ఉదయం 9గంటలకు జాతీయ గీతం ఆలాపన జరగాలని అదేరోజు సాయంత్రం కవిసమ్మేళనం నిర్వహించాలని జనగామ ఆర్డీవోకు మధుమోహన్‌కు తెలిపారు. 17వ తేదీన ప్రస్తుతం ప్రెస్టన్ కళాశాలలో రక్తదానం శిబిరం నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. 18న ఫ్రీడమ్ కప్ కార్యక్రమాలు నిర్వహించాలని, క్రీడా అధికారిని ఆదేశించారు. 19వ తేదీన గ్రామాల్లో పర్యటించి కార్యక్రమాల్లో పాల్గొనాలని అధికారులకు సూచించారు. 20వ తేదీన రంగోలి కార్యక్రమాలు చేపట్టాలని, డీఆర్‌డీఏ పీడీ డీపీవో అధికారులకు తెలియచేశారు. 21వ తేదీన సమావేశాలు నిర్వహించి స్వతంత్ర భారత వజ్రోత్సవాల విశిష్టతను తెలియచేయాలని, 22వ తేదీన స్థానికంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమాలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అందరు సమన్వయంతో పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరం

**-కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్**



**మామునూర్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** తల్లిపాల వారోత్సవాలలో భాగంగా 43వ డివిజన్‌లో మామునూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ పాల్గొని తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి చాలా అవసరం అని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టివ్వడం ద్వారా నవజాత శిశువు మరణాలను తగ్గించవచ్చన్నారు. అంతేకాదు తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురైన మల్టీపర్పస్ వర్కర్

**- తీవ్రగాయాలతో గార్డియన్ ఆస్పత్రిలో చేరిక - పరిస్థితి విషమం**

**- గ్రామసర్పంచ్, కార్యదర్శి నిర్లక్ష్యం**

**శాయంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తగట్టు సింగారంగ్రామానికి చెందిన పెంబర్తి మల్లయ్య రోజువారి విధుల్లో భాగంగా గ్రామానికి తాగునీరు సరఫరా చేసేందుకు ఉదయం 7.30గంటల ప్రాంతంలోమోటారు వేయడానికి నల్లాల బావివద్దకు వెళ్లి దురదృష్టవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి తీవ్రగాయాలైన సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్‌షాక్‌కు గురైనకొద్దిసేపటికి తన కుమార్తె ఫోన్‌చేయడంతో మల్లయ్య అరుపులు, కేకలు వేయడంతో తన తండ్రికి ఏదో జరిగిందని గ్రామసర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రైవేటు వాహనంలో మల్లయ్యను గార్డియన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నల్లాల బావిదగ్గర కరెంటు సమస్య ఉందని పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామసర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మల్టీపర్పస్ వర్కర్ ప్రాణాలమీదికొచ్చిందని పలువురు విమర్శిస్తున్నారు. పేరుకే సర్పంచ్ సంతోష కానీపెత్తనమంతా సర్పంచ్ భర్తది కావడంతో గ్రామంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నచందంగా గ్రామంలో పరిస్థితి అలా నెలకొందన్నారు. గ్రామసమస్యలపట్ల సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మండలస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. నల్లాల బావిదగ్గర గతంలో ఇద్దరు వ్యక్తులు విద్యుత్‌షాక్‌కు గురయ్యారని రగామస్తులు తెలిపారు. నాటినుంచి నేటివరకు నల్లాల బావిదగ్గర సమస్య ఉందని, సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులకు సర్పంచ్,కార్యదర్శులు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ప్రమాదాలకు దారి తీస్తున్నాయన్నారు. మొక్కుబడిగా గ్రామసభ తీర్మానాలుచేసి గాలికొదిలేసి సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మల్టీపర్పస్ వర్కర్ మల్లయ్య విద్యుత్‌షాక్‌కు గురై తీవ్రంగా గాయపడడంతో చేసేదేమిలేక గ్రామ సర్పంచ్ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందంటు దాటవేస్తున్నారు. ఇదేవిషయమై జీపీ కార్యదర్శికి చరవాణి ద్వారా సంప్రదించడంతో మొబైల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉందన్నారు. ఐతే మల్టిపర్పస్ వర్కర్లకు ప్రభుత్వం బీమా సౌకర్యాన్ని కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**నాకెలాంటి సమాచారం లేదు..: విద్యుత్‌శాఖ ఏఈ రాజమౌళి**

కొత్తగట్టు సింగారం గ్రామపంచాయతీ పరిదిలో ఉన్న నల్లాల బావి దగ్గర కరెంటు సమస్య ఉందని నాదృష్టికి తీసుకొచ్చిన దాఖలాలు లేవన్నారు. మండలంలో ఎక్కడ సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరిస్తున్నామని అన్నారు. గ్రామపంచాయతీలో కరెంటు సమస్యలు ఉన్నాయని, గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్ గ్రామసభలో తీర్మానం చేసిన విషయంకూడా తన దృష్టికి రాలేదని అన్నారు. ఏ గ్రామపంచాయతీ పరిధిలోనైనా నల్లాల బావుల దగ్గర విద్యుత్‌సమస్య ఉంటే తక్షణమే సమాచారం ఇవ్వాలని అన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా గుంతలు

## నిద్రావస్థలో అర్అండ్‌బి అధికారులు

**నెల్లికుదురు, ఆగష్టు 3,ప్రభాతవార్త**

నెల్లికుదురు నుండి జిల్లా కేంద్రం మహ-బాద్ రోడ్డుకు,డివిజన్ కేంద్రం తొర్రూరు రోడ్డుకు వాహనాలు నడపటానికి వీలులేకుండా రోడ్డుపై గుంతలు ఎర్పాడ్డాయి. కానీ సంబందిత రోడ్లను చూసుకోవాల్సిన అర్అండ్‌బి అధికారులు ఎక్కడ,ఏమాత్రం రోడ్లను పట్టించుకోకపోవడంపై వాహన ఛోదకులు ఇబ్బందులకు గౌరౌతున్నట్లు ఆరోపిస్తున్నారు.తొర్రూరు నుండి నెల్లికుదురుకు వస్తున్న రోడ్డుకు అంగడి ప్రదేశం వద్ద రోడ్డుపై పెద్దగాతు తీసినట్లుగా రోడ్డుపై కంతకం ఎర్పడటంతో వాహనాలు అందులో చిక్కుకుని ప్రమాధానికి నిలయంగా మారింది.అదే విదంగా ఆకేరు వాగు బ్రిడ్జి వద్ద రోడ్డుకు వాహనాలు పోకుండా పెద్దగుంత ఎర్పడ్డది,ఇదే గుంతవద్ద ఇటీవల సుమో వాహనానికి ఉన్న ముందటి చక్రాలు ఇరిగిపోయి ప్రమాధం నుండి రెప్పపాటులో తప్పింది.నెల్లికుదురు మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తాకు డివైడర్ చివరకు మహ-బాద్ పోయ్యే మార్గంలో గుంతలు ఎర్పడి



ఎప్పుడు ప్రమాధాలు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.అదే విదంగా మండల కేం ద్రంలోని మార్కెట్ యార్డు గోదాం గేటు ముందుగా ఉన్న రోడ్డాం పూర్తిగా చిధ్రమై గుంతులు,గుంతలుగా ఉండటంతో ఇక్కడ వాహనాలు దాటటానికి తీవ్ర ఇబ్బందిగా మారింది.అటు తొర్రూరు డివిజన్ కేంద్రం నుండి జిల్లా కేంద్రంనకు నిత్యం ముఖ్య నాయకులు, మంత్రులు,ఎమ్మెల్యే,ఎంపిలు చివరకు జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారులు వెళ్తున్నప్పటికి రోడ్ల పరిస్థితులను పట్టించుకోకపోవడం,పట్టించుకున్నా అర్అండ్‌బి అధికారులకు హుకుం జారీ చేయక చేయకపోవడంతో మండల ప్రజలతోపాటు వాహన ఛోదకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ని ద్రమత్తులో ఉన్న అర్అండ్‌బి అధికారులు తేరుకుని ప్రమాధాలు జరిగిన తరువాత అయ్యో ఏమైంది,ఏలా జరిగింది అనే బదులు,ప్రమాధాలు సంబవించక మందే తక్షణమే స్పందించి రోడ్ల గుంతలను పూడ్చాలని డిమాండ్ చేస్తున్నారు.కాగ మార్కెట్ గోదాం ముందు వాహన ఛోదకుల ఇబ్బందులను గుర్తించిన మండల అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్ చొరువతో కంకరను పొస్తున్నందుకు వాహన ఛోదుకులు అభినందిస్తున్నారు.

# ధరల పెంపు పట్ల భగ్గుమన్న నిరసన

**- కార్యకర్తలకు, పోలీసులకు తోపులాట - మోడీ పాలనకు బుద్ధి చెప్పాలి**

**- ఏఐసీసీ సెక్రటరీ, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

*భూపాలపల్లి, ఆగస్టు05, ప్రభాతవార్త:*

మోడీ పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారని, ఆయన పాలనలో దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని ఏఐసీసీ సెక్రటరి, మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం పెరిగిన పెట్రోల్, డిజిల్ ధరలను నిరసిస్తూ కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులకు, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మద్య తోపులాట జరిగింది. అనంతరం భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణరావుతో కలసి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడారు. ఆరోపించారు. దేశ ప్రజానికానికి ప్రధాని మోడీ చేసిందేమీ లేదని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పెట్రోల్, డిజిల్ ధరలు పలుమార్లు పెరిగినందున పేద, మద్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడిందని అన్నారు. పలు మార్లు పెంచిన ధరలతో జీఎస్టీ 18 శాతం విధించటం వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల మూలంగా తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలను తొలగించే ప్రయత్నంలో తక్కళ్లపల్లి రాజు అనే నాయకుడు స్వల్పంగా గాయపడ్డాడు. ఎంఎల్ఎ శ్రీధర్‌బాబు, గండ్ర సత్యనారాయణరావును అరెస్ట్ చేసి తీసుకు వేళ్లే క్రమంలో నిరసన మారింత ఉదృతంగా మారింది. ఈ కార్యక్రమంలో డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డితో పాటు డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, మహేష్ రవీందర్ రావు, మాజీ జెడ్పీటీసీ ఆంగోతు సుగుణ, కొట్టె శ్రీహరి, చీమల సందీప్ పలు మండలాలకు చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి అరుణాదేవి సస్పెండ్

**- వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి**

**- జిల్లా వైద్యాధికారి బి. హరీష్‌రాజ్**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 05, ప్రభాతవార్త:*

జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశాల మేరకు జిల్లాలోని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎ. అరుణాదేవిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి బి. హరీష్ రాజ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జులై 22న మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సు గర్భిణీ మహిళకు డెలివరీ చేయగా నవజాత శిశువు



మరణించడం జరిగిందని ఈ మరణానికి కారణం డా॥ అరుణాదేవి అందుబాటులో లేకపోవటమేనని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న స్టాఫ్‌నర్సు కాన్పు చేయడం వల్లనే పాప పేగులు మెడకు చుట్టుకొని శ్వాస అందక మరణించడం జరిగిందని, డా॥ అరుణాదేవి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలనే శిశువు మరణించడానికి కారణమన్నారు. అందుకే సస్పెండ్ చేయవలసి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులందరూ 24 గంటల అందుబాటులో ఉండాలని జిల్లాలో ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూడాలని వైద్యాధికారులను తెలిపారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో కేసిఆర్‌కు పాలాభిషేకం

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగ నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో అన్ని జిల్లాల్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8న అధికారికంగా వేడుకలు జరుగుతున్నాయని దీంతో నర్సంపేట పట్టణ కల్లుగీత పారిశ్రామిక సంఘ ఆధ్వర్యంలో కేసిఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం కేసిఆర్ మంత్రులు, శ్రీనివాస్‌గౌడ్, కమలాకర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలచిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. నర సంపేట పట్టణంలోని పాఖాల సెంటర్ వద్ద కల్లుగీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు గిరగాని సాంబయ్యగౌడ్ అధ్యక్షతన కార్యక్రమం జరుపగా సర్వాపురం కల్లుగీత పారిశ్రామిక సంఘం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని సీఎం కేసిఆర్ తీసుకున్న నిర్ణయంపై గౌడ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణ జరుగనుందని పట్టణ అధ్యక్షుడు గిరగాని సాంబయ్యగౌడ్ తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై గోల్ కొండ కోట వద్ద ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గౌడ కులస్తులు ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని సాంబయ్యగౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్నవిగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్యగౌడ్, సర్వాపురం అధ్యక్షుడు శీలం వీరన్నగౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు గంప రాజేశ్వర్‌రావుగౌడ్, కౌన్సిలర్ శీలం రాంబాబు గౌడ్ పాల్గొన్నారు.



## అక్కల్‌చెడలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

*చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*

మండల కేంద్రం అక్కల్‌చెడ గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని రాంసింగ్‌తండా అంగన్‌వాడి టీచర్ దారావత్ సరిత, వైద్యసిబ్బంది రాణిల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాలపై వారికి అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే మొదటి పాటు ఎంతో విలువైనవన్నారు. అలాంటివి వృదా చేయకుండా బిడ్డలకు అందించాలన్నారు. రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, భద్రమ్మ, ప్రశాంతి, శిరీష, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మాలమహానాడు డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా నూనె స్వరూప

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*

తెలంగాణ మాలమహానాడు నర్సంపేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మను నియమించినట్లు జిల్లా కార్యదర్శిగా కప్పల రవికుమార్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. శుక్రవారం పట్టణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 10, 11, 12వ తేదిలో హలో మాల ఛలో డిల్లీ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంజి లక్ష్మినారాయణ, మన్నె రామ్మోహన్, గద్ద ఎల్లయ్య, నూనె పద్మ, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాదులపై జాగ్రత్తలు పాటించాలి

*దుగ్గొండి, ఆగస్టు 5,ప్రభాతవార్త*

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ హరికిషోర్ అన్నారు. మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం పిస్ ఫర్ ఆల్




నేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా 200 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉచిత క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చెవి, ముక్కు, గొంతు, నరాల కీళ్ల నొప్పుల పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విఘ్నేష్, సూరజ్‌పాటిల్, గౌతమ్, పీస్ ఫర్ ఆల్ నేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కోయల సోలోమోన్‌రాజు, కార్తిక్, సంజీవ, కన్నయ్య, అశోక్, సందీప్‌లు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

*దుగ్గొండి, ఆగస్టు 5, ప్రభాతవార్త*

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక నారాయణ



ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల శాఖ అధ్యక్షుడు యాదగిరి సుధాకర్ శుక్రవారం పరామర్శించి ఆర్థిక సహాయం కుమారులు బిక్షపతి, ప్రదీప్‌లకు అందజేశారు. ఈ పరామర్శలో ఉపాధ్యక్షులు యాదగిరి రాములు, శ్రీరాముల సంపత్, ప్రధాన కార్యదర్శి పుట్టపాక రాజేందర్, కోశాధికారి యాదగిరి మధు, సభ్యులు పుట్టపాక రమేష్, పుట్టపాక నర్సింహస్వామి, పుట్టపాక భాస్కర్, యాదగిరి లక్ష్మినారాయణ, రాజ్‌కుమార్, రాజేందర్,రవీందర్, కార్తిక్, పవన్ తదితరులు ఉన్నారు.

## భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రత వేడుకలు

*నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త*

శుక్రవారం మండలంలోని మహిళలు భక్తి శ్రద్దలతో వరలక్ష్మి వ్రత వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామునుండే సమీప దేవాలయాల్లోని దేవతలను దర్శించుకొని అనంతరం ఇళ్లలో అఖండ దీపారాదణ లక్ష్మిదేవి ప్రతిమను ఏర్పాటు చేసుకొని పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ సంధ్యాదీపారాధణ చేసుకోవడంతో పాటు మహిళలు ఒకరి ఇంటికి ఒకరు వెళ్లి మొలవలు, పండ్లను వాయినంగా ఇచ్చి పుచ్చుకున్నారు. మొత్తంగా వరలక్ష్మి శుక్రవారాన్ని ఘనంగా జరుపుకున్నారు.

## తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరం

*మామునూర్, ఆగష్టు 05, ప్రభాతవార్త*

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా 43వ డివిజన్‌లో మామునూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ పాల్గొని తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకి చాలా అవసరం అని అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టివ్వడం ద్వారా నవజాత శిశువు మరణాలను తగ్గించవ్చున్నారు. అంతేకాదు తల్లిపాలు బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

## వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్

**పర్వతగిరి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ పార్టీయేనని యూత్ కా ంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతో సాధ్యమవుతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలకు కష్టాలు కన్నీళ్లు తప్ప ఒరిగిందేమి లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని కానీ రాష్ట్రం ఏర్పడ్డాక అనుకున్న లక్ష్యాన్ని ఇంకా చేరుకోలేదన్నారు. మొదట్లో ధనిక రాష్ట్రమని చెప్పి అప్పుల రాష్ట్రంగా మర్చారని మండిపడ్డారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా అన్ని రంగాల వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా అన్ని రంగాల వర్గాల ప్రజలు బాగుపడాలన్న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ వాళ్లే సాధ్యమవుతుందని చెప్పారు. రాభోయే ఎన్నికలకోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, ప్రజాక్షేత్రంలోకి వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు.

## ఆశ్రమపాఠశాలను సందర్శించిన తహసిల్దార్

**గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడలోని గిరిజన ఆ శ్రమోన్నత పాఠశాలను తహసిల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సందర్శన



సమయంలో పిల్లలతో కలిసి ఉదయం పూట అల్పాహారం సేవించి తయారీని పరిశీలించినట్లు తెలిపారు. డైనింగ్‌హాల్ లేని కారణంగా విద్యార్థులు బహిరంగ ప్రదేశంలో భోజనాలు చేయకుండా ప్రాంగణంలో ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అదే విధంగా కిచెన్ షెడ్డు వర్షానికి కురుస్తున్న కారణంగా వెంటనే కొత్తగా నిర్మించిన కిచెన్‌షెడ్‌లోకి వంట ప్రక్రియను మార్చాలని, టాయిలెట్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, అన్ని గదుల కిటికీలకు దోమలు రాకుండా జాలీలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించినట్లు తహసిల్దార్ తెలిపారు.

## ముత్యాలమ్మ గుడికి విరాళం

**గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

గూడూరు శివారు వడ్డెరిగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మతల్లి గుడి నిర్మాణం కొరకు గూడూరుకు చెందిన ఏపూరు రవీందర్‌రెడ్డి రూ.26వేల ఆర్థికసాయం అందించినట్లు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్ తెలిపారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ గుడి నిర్మాణానికి పలువురు దాతలు కూడా సహకరిస్తున్నారని, అందరి సహకారంతో గుడి నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓర్సు పెద్దఎల్లయ్య, సంపంగి రాములు, సూర శ్రీనివాస్, ఓర్సు సూరయ్య, వల్లపు శ్రీను, సూర గంగయ్య, శివరాత్రి సాంబయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ ఆరోగ్యం బాగుండాలని శివాలయంలో పూజ

**ఎల్క తుర్తి, ఆగస్టు 05, ప్రభాతవార్త**

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆరోగ్యం బాగుండాలని ఎల్కతుర్తి శివాలయంలో వేద పండితులు నందనం మణిశర్మ రాహుల్ శర్మ, రవి గార్ల పర్యవేక్షణలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పేరు మీద రుద్రహోమం, ఆయుష్య హోమం మృత్యుంజయ హోమం నిర్వహించడం జరిగిందనీ పండితులు తెలిపారు. ఈ సందర్భంగా ఒడితెల యువసేన మండల అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. సతీష్‌కుమార్ కరోనామహమ్మారి నుంచి జయించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒడితె సంఘం అభిమానులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను నియంత్రిస్తేనే...! -ప్రమాదాల నివారణ!! -పలువురి ఆవేదన

**పరకాల- ప్రభాతవార్త:**

ఒక వైపు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో జరిమానాలతో పాటు శిక్ష కూడా విధించే చర్యలు తీసుకుంటున్నారు.ఇదిలా ఉండగా ఆ ప్రమాదాలకు అంతర్గతంగా బెల్ట్ షాపులే ప్రధానంగా ఉంటున్నాయని పరకాల ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరకాల కే ంద్రం నుంచి భూపాలపల్లి రహదారిలో హన్మకొండ, అంబాల, హుజురాబాద్, రూట్లలో కూల్ డ్రింక్ షాపుల్లా బెల్ల్ షాపులు అడుగడుగునా సాక్షాత్కరిస్తుంటాయి. కాగా వాహనదారులు ఇది తమ ప్రాంతం కాదు గదా మమ్ముల్ని ఎవరు చూడరని తీరుబడిగా మధ్యం సేవించి ఫ్యాషన్‌గా మార్చుకున్నారు. అంతేకాకుండా ఆ గ్రామంలోని బెల్ట్ షాపులో మూడు బీరు, మరో గ్రామంలో నాలుగు బీర్లు తాగమని గొప్పలు చెప్పుకోవడం గమనార్హం. ఇటీవల అంబాల రహదారిలో కంఠాత్మకూర్ మాటు వద్ద ఉన్న బ్రిడ్జిని డీకొని వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు మత్యువాత పడ్డారు. అంతేకాకుండా రాజుపేట గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహాలు డీకొన్న సంఘటన ఒకరు చికిత్స నిమిత్తం తరళిస్తుండగా మృతిచెందగా, మరొకరు చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతూ అశువులు బాయడం హృదయ విదారకంగా మారింది. తదనంతరం చలివాగు బ్రిడ్జి సమీపంలో రెండు వాహనాలు ఢీకొన్న సంఘటనలో క్షతగాత్ర ులయ్యారు. వీరిని చికిత్స నిమిత్తం పోలీసులు తమ వాహనంలో తరళించడం గమనార ్హం, ఈ ప్రమాదాల వెనుక బెల్ట్ షాపులే ప్రధానంగా కనిపిస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. విచ్చలవిడిగా అనుమతులు లేకుండా యదేచ్ఛగా కొనసాగుతున్న బెల్ట్ షాపులపై ఎక్సైజ్ పోలీస్ అధిక ారులు తీసుకున్న చర్యలు శూన్యం, ఇప్పటి వరకు ఒక్క బెల్ట్ షాపును కూడా మూయించిన దాఖలాలు లేవని పలువురు పేర్కొంటున్నారు. పూర్తి స్థాయిలో బెల్ట్ షాపులను నియంత్రించినట్లయితే రోడ్డు ప్రమాధాలను నివారించే అవకాశం ఉంటుందని బాదిత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## వీఆర్ఏల న్యాయమై డిమాండ్లను పరిష్కరించాలి

**రాయపర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త**

వీఆర్ఎల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి గుగులోతు అరుణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు గత 12 రోజులుగా వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని చేస్తున్న దీక్షలకు ఎంసిపిఐయు పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే టిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎన్నో మార్లు వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చిన కేసిఆర్ నేడు వాటి ఊసు ఎత్తక పోవడం శోచనీయమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయమంలో తమ అమూల్యమైన సమయాన్ని ఉద ్యమం కోసం త్యాగం చేసి స్వరాష్ట్రం ఉద్యమంలో తమవంతు పాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యలను గాలికి వదిలేయడం సరైంది కాదని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎమ్మెల్యే, ఎంపిలకు లక్షలాది రూపాయల వేతనాలు పెంచారని సర్వస్వం త్యాగం చేస్తున్నటువంటి వీఆర్ఏలకు వేతనాలు పెంచకపోవడం బాదాకరమని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు 12 రోజులుగా నిరవదిక దీక్షలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని అన్నారు. అర్హత గల వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని వీఆర్ఏల పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ కార్యదర్శి మంద రవి, సుల్తాన్ సారయ్య, వీఆర్ఏల చైర్మన్ రాంమూర్తి, బీమని శ్రీను, సింగన్న, బోయిన రాజు, రవి, కిరణ్, వీఆర్ఏల బృందం పాల్గొన్నారు.



## విఆర్ఎల సమస్యలు వెంటనే పరిష్కరించండి

**గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త**

విఆర్ఎల న్యాయమైన కోర్కెలు పరిశీలించి పరిష్కరించే దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరు తహసిల్ కార్యాలయం ముందు విఆర్ఎలు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకోగా తుడుందెబ్బతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శిబిరాన్ని సందర్శించి తమ సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కొత్త రెవెన్యూ చట్టం అమలులో భాగంగా విఆర్ఎలకు పేస్కేలు వరి ్తంపచేస్తామని అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ అంగీకరించి ఇప్పటి వరకు సంబంధిత జిఓలు జారీ చేయకుండా విఆర్ఎలను ఇబ్బందుల పాలు చేయడం సరైంది కాదన్నారు. గత అనేక సంవత్సరాలుగా వివిధ పేర్లతో వెట్టి చాకిరీ చేస్తున్న విఆర్ఎలకు మంచి భవిశ్యత్తు కల్పిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలుగానే మిగిలిపోవడం విచారకరమన్నారు. విఆర్ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే జిఓల రూపంలో విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ జుంకీలాల్, తుడుందెబ్బ, పిఆర్‌టియుటిఎస్, ఎటిఎ, టిఎస్ఎటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్, డిటిఎఫ్ సంఘాల నాయకులు బత్తుల శ్రీనివాస్, ఊక లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, పి.ప్రభాకర్, ఎం.వెంకన్న, దారం శ్రీనివా స్, కె.నర్సయ్య, జి.మల్లేష్‌లు పాల్గొన్నారు.



## గంగారంలో నిత్యావసర సరుకులు పంపిణి

**గంగారం, ఆగస్టు 5, ప్రభాతవార్త**

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాలలోని గ్రామాల ఆదివాసీ కుటుంబాలకు ఐటిడిఎ ఆధ్వర్యంలో చేపట్టిన నిత్యావసర సరుకులు పంపిణి ప్రక్రియలో భాగంగా శుక్రవారం గంగారంలో కూడా ప్యాకెట్లు పంపిణి చేసారు. రెండు రోజులుగా మండలంలో చేపట్టిన ఈ పంపిణిలో భాగంగా శుక్రవారం గంగారం మండలకేంద్రంలోని 61 కుటుంబాలకు నిత్యావసర సరుకుల ప్యాకెట్లు అందజేసినట్లు పెసాజిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించేందుకు ఐటిడిఎ పిఓ సిద్దంగా ఉన్నారని అన్నారు. వర్షాలకు ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటామన్నారు. ప్రస్తుతం అందజేసిన వాటిలో సబ్బులు, టీపొడి, పంచదార, మంచినూనె, ఉప్మారవ్వ తదితరాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, సరపంచ్ చింత సారక్క, ఐటిడిఎ చిరుధాన్యాల కోఆర్డినేటర్ దబ్బకట్ల సుమన్, పెసా మొబిలైజర్ వీరస్వామి, పంచాయతికార్యదర్శి స్వరూప, యాదగిరి, శంకర్ పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

**- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి**



ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా కదలివచ్చి నిరసన తెలుపుతూ ధర్నా కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర ధరలపై విధించిన జిఎస్‌టి వల్ల పేదప్రజల నడ్డి విరిస్తున్న ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని నాయిని కోరారు. వెంటనే వీటిపై జీఎస్టీ ఎత్తివేయాలని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిరాశ్రయులైన వరద బాధితులను ఆదు కోవాలన్నారు. బాధితుల కోసం కేంద్రం నుండి ఏం చేశారు. బిజెపి, టీఆర్ఎస్ ప్రభుత్వాలు ఒకరికొరకు దుర్భాషలాడుకున్నట్లు నటిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గాంధీ కుటుంబం ఈడీ పేరుతో కక్ష్య సాధింపు చర్యలు చేయడం ప్రజలు గమనించా లని కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ కేంద్రం కొత్త నాటకానికి తెర లేపిందని రాష్ట్ర విభజన హామీలను విస్మ రించిందని దేశంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ కార్పోరేట్ శక్తులకు వత్తాసు పలుకుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాజయ్య, నాయకులు తోట వెంకన్న, పెరుమాళ్ల రామకృష్ణ, మహ్మద్ అయూబ్, అనిల్ కుమార్, అజీజ్, బక్క సంపత్, కూర వెంకట్, అంకూస్, శ్రీనివాస్, ప్రకాష్, రవీందర్, ఐలయ్య, అంబేద్కర్ రాజు, విక్రం, రాహుల్‌రెడ్డి, కార్తీక్, సతీష్, భారతమ్మ, పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్‌కు విద్యా ఫౌండేషన్ చేయత

**- దాతలు ముందుకు రావాలి**

**- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ అనిల్ చందర్‌రావు**

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:



హన్మకొండలోని బాల్ రక్షాభవన్ కార్యాలయంలో పెసిడో మస్కులర్ డిస్ట్రోఫి వ్యాధితో బాధపడుతున్న భీమదేవరపల్లి మండలం రంగయ్య పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి గూళ్ల రాకేష్‌కు శుక్రవారం విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సమక్షంలో ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్ పర్సన్ అన్నమనేని అనిల్‌చందర్ మాట్లాడుతూ చదువుపట్ల తనకున్న ఆసక్తి తనకు సహకరిస్తున్న తన తల్లి బాధకు స్పందించి ప్రభుత్వం మరియు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయమని దాతలను అభినందించారు. అనంతరం బిల్ల మహేందర్ మాట్లాడుతూ రాకేష్ పరిస్థితి మరీ దయనీయంగా ఉందని అతన్ని ఆదుకునేందుకు వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికి సుధాకర్, జిల్లా బాలల పరిరక్షణాధికారి సంతోష్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ఫౌండేషన్ ముఖ్య సలహాదారు గురిజాల తిరుపతి రెడ్డి, కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు ఉదయశ్రీ, ప్రభాకర్, గజ్జెల స్వరూపారాణి, ఎండీ రఫీ, విష్ణుమూర్తి, సమ్మయ్య, పాల్గొన్నారు.

## యూనివర్శిటీ విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 5, ప్రభాతవార్త:




కేయూలోనెలకొన్న మౌళిక వసతుల సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్‌చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం (పీడీఎస్‌యు) కేయూ కమిటీ ఆధ్వర్యంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.వెంకట్రామరెడ్డికి వినతిపత్రం అందచేశారు. శుక్రవారం కేయూలో జరిగిన కార్యక్రమంలో పీడీఎస్‌యు యూనివర్శిటీలో కోఆర్డినేషన్ తెలంగాణ రాష్ట్ర కోకన్వీనర్ బి.నరసింహరావు, రాష్ట్రనాయకులు ఖుర్రత్ అలీ మాట్లాడుతూ యూనివర్శిటీలోనెలకొన్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వర్షాకాలం ప్రారంభం వ్యాధులతో బాధపడుతున్నారని, తక్షణమే అన్నిహాస్టల్స్‌లో హెల్త్‌క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులందరికి మెడికల్ చెకప్‌లు చేసిసరైన మెడిసిన్ అందించాలని డిమాండ్‌చేశారు. కార్యరకమంలో పీడీఎస్‌యు కేయూ అధ్యక్షులు బి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి కోటేశ్వర్, నాయకులు గణేష్, సాగర్, నవీన్, ప్రవీణ్, శశి పాల్గొన్నారు.

## ప్రజాసంగ్రామ యాత్రను విజయవంతం చేయండి

**- బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ**

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన 3 విడత ప్రజా సంగ్రామ యాత్రను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ కోరారు. శుక్రవారం హన్మకొండ హంటర్ రోడ్‌లోని వేద బాంక్వెట్ హాలులో ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం కొరకు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆగస్టు 2న యాదగిరి గుట్టలో ప్రారంభమైన యాత్ర హన్మకొండ జిల్లాకు ఆగస్టు 24వ తేదీన ఐనవోలు మండలం నుండి జిల్లాలోకి ప్రవేశిస్తుందని, ఆగస్టు 26న హన్మకొండలో జరిగే బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. ఆ సభలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి పలువురు నేతల చేరికలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, నాయకులు ప్రేమ్ రాజ్, వీరేందర్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, గురుమూర్తి శివకుమార్, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ, రత్నం, సతీష్ పాషా, దేశిని సదానందం గౌడ్, జయంత్ లాల్, రాజేశ్వరరావు, కోరబోయిన సాంబయ్య, తిరుపతి రెడ్డి, విజయ చందర్‌రెడ్డి, కుసుమ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రశాంతంగా ముగిసిన పీజీఈసెట్-2022 పరీక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగష్టు 5, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీజీఈసెట్‌పరీక్ష ఈనెల 2న మొదలై 5వ తేదీ వరకు జరిగి ప్రశాంతంగా ముగిసిందని రీజినల్ కోఆర్డినేటర్ కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గాదె సమ్మయ్య తెలిపారు. పరీక్షను మార్నింగ్, ఈవినింగ్ షిఫ్టుల వారిగా నిర్వహించారు. 3006మంది విద్యార్థులను అలాట్‌మెంట్ చేయగా ఇందులో 2639మంది హాజరుకాగా, 367మంది విద్యార్థులు హాజరు కాలేదని తెలిపారు. పీజీ ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సులకు ప్రవేశం కొరకు ఈ పరీక్షను రాస్తారని, కోవిడ్ నిబంధనలను పాటిస్తూ పరీక్షలను విజయవంతంగా వరంగల్, నర్సంపేటలో నిర్వహించడం జరిగిందని డాక్టర్ సమ్మయ్య తెలిపారు.




## నేడే తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ జయంతి

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ: తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ దిక్సూచి అయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి ఉత్సవాలను అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఓరుగల్లు నగరంలోని పలు సంఘాలు, సంస్థలు జయశంకర్ సారు జయంతిని జరుపుకొనుటకు సన్నద్ధులవుతున్నారు. అధికారికంగా హన్మకొండ నగరంలోని ఏకశిల పార్కులో ఉదయం 10 గంటలకు జయశంకర్ విగ్రహానికి పూలమాల అలంకరణ రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, శ్రీమతి సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ జయంతి ఉత్సవాల్లో పాల్గొనున్నారు. ఈ జయంతి కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం అధికారికంగా నిర్వహించనున్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:



హైద్రాబాద్‌సాగర్ రింగ్ రోడ్డులోని మన్నెగూడ సమీపంలో శుక్రవారం రోజు జరిగిన మిషన్ భగీరథ ఈఎన్‌సి గంట్ల కృపాకర్ రెడ్డి గారి కుమారుడి వివాహానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడానికే పార్కుల ఏర్పాటు

**- రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:



ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడానికే పార్కుల ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం బల్దియా పరిధిలోని 49 డివిజన్ న్యూ మిలీనియం బ్యాంకు కాలనీలో నూతనంగా నిర్మించిన అమృత్ సాధారణ నిధులచే నిర్మించిన పార్కును నగర కమీషనర్ ప్రావీణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ సహకారంతో పురపాలక ఐటి శాఖామంత్రి కేటీఆర్ ఆదేశం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఖాళీ ప్రాంతాలను, లేఔట్‌లను పరిరక్షించడంతో పాటు స్థానిక ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడానికి ఓపెన్ జిమ్‌లను, రిక్రియేషన్ కోసం థీమ్ పార్కులను, పిల్లల కోసం చిల్డ్రన్స్ పార్కులను ఏర్పాటుచేసి కాలనీలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గత రెండు మూడు సం॥ల నుండి స్థానికుల విన్నపము మేరకు ఇట్టి పార్కును అభివృద్ధి చేయడం జరిగిందని నగరంలోని పలు కాలనీలకు రావల్సిన పార్కులను ఏర్పాటుచేసి వాటిలో కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసే దిశగా చూస్తామని, అట్లే వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పోరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, సిహెచ్‌ఓ శ్రీనివాసరావు, హెచ్‌వో ప్రెసిల్లా, ఈఈ లక్ష్మారెడ్డి, డీఈ సంతోష్ బాబు, ఏఈ అరవింద, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి

నర్సంపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త

వీఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య అన్నారు. శుక్రవారం వీఆర్ఏల సమ్మెకు సంఘీభావం తెలిపిన అనంతరం వారు మాట్లాడుతూ నీళ్ళు, నిధుల, నియమకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో



ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి వారి హక్కుల కోసం ఉద్యమాలు చేయాల్సిన దుస్థితి వచ్చి నందుకు కేసిఆర్ సిగ్గుతో తలదించుకొని ఉద్యోగులకు తగిన న్యాయం చేయవలిసింది పోయి న్యామైన హక్కుల కోసం పోరాటం చేస్తున్న కళాకారులు ఐక్యమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి రుద్రారపు హేమలత, వరంగల్ పట్టణ అధ్యక్షురాలు బొల్లిం సంధ్య, స్థానిక వీఆర్ఏల సంఘం నాయకులు బిర్రు సునిల్, అనిల్, గణేష్, ఉపేందర్, శోభ, ఫర్జానా, రమాదేవి, స్వప్న, నాగదీప్తి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వీఆర్ఏలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు వీఆర్ఏలు అంతా స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎంపిడివో దయాకర్, మండల సమాఖ్యలో ఏపిఎం ఈశ్వరయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దిలీప్, వ్యవసాయ శాఖలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి మండల చైర్మన్ శీలం రాజు, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి రాజశేఖర్,చాంటి శివకోటి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. మండల కేంద్రంలో వీఆర్ఏలు నిరవదిక సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. ఎంసిపిఐయు నాయకులు సంఘాభావం తెలిపారు. ఈ సంఘీభావంలో ఎంసిపిఐయు నాయకులు నాగెల్లి కొమురయ్య, ఐలు కొమురయ్య, రాజసాహెబ్, పర్లపల్లి రవీందర్, మురళి, సదానందం, గై.నాగరాజు, కొమురయ్య, సారయ్య, పాషా, పైడి పాల్గొన్నారు. కాగా వివేకంద గ్రాద్యుయేట్



అసోసియేషన్ అధ్యక్షులు డా.పెంచాల శ్రీనివాస్ వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు నిరవదికసమ్మె చేయుటకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 12వ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు శాంతియుతంగా నిరసన సమ్మె కొనసాగించారు. వీఆర్ఏలకు పే స్కేలు వెంటనే విడుదల చేయాలని, అర్హులైన వారికి పదోన్నతలు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో తమ వారసులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల జేఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, సెక్రటరి జనరల్ మహమ్మద్, ఖాసీం, మహమ్మద్ సహారర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త



నర్సంపేట వాసవి కళ్యాణ మండప ం నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించినారు. మండల కమిటీ అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వంగేటి గోవర్ధన్,పబ్బా రమేష్, గర్రెపల్లి శ్రీనివాస్, నాగమల్లి కృష్ణమూర్తి, పిన్న రామనాథం, దొడ్డ రవీందర్, మహిళా విభాగ అధ్యక్షురాలు శింగిరికొండ రజిని, ఆర్యవైశ్య మహిళలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారికి 21 చీరలతో అమ్మవారికి అలంకరణ చేసినారు.

## కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు

నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త



కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు వాల్‌పోస్టర్‌ను శుక్రవారం కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హన్మకొండ ఆనంద్ ఆవిష్కరించారు.దళితుల సమస్యల పరిష్కరం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కెవిపిఎస్ రాష్ట్ర 3వ మహాసభలు ఆగస్టు 7 నుండి 9 వరకు సంగారెడ్డిలో నిర్వహిస్తున్నట్లు కువిపిఎస్ జిల్లా అధ్యక్షులు హన్మకొండ ఆనంద్ తెలిపారు.ఈ మేరకు నర్సంపేట కార్యాలయంలో కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల గోడపత్రికలను వాల్ పోస్టర్‌ను వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనం తరం వారు మాట్లాడుతూ ఆగస్టు 7న సంగారెడ్డిలో నీలిదండు కవాతు రిజర్వేషన్ల రద్దుకు కుట్రలు చేస్తుందన్నారు.బీజేపీ విధానాలు దళితులకు ఈ 7న జరిగే బహిరంగ సభ వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ పట్టణ అధ్యక్షులు మోలుగురి రాజు, హన్మకొండ సంజీవ, యాకయ్య, నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త



పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని మూమెంట్ ఫర్ పీస్ జస్టిస్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ 14వ రోజు రిలే నిరాహార దీక్షలు దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అందె రవి రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్ ముందు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు వేల్పుగొండ రాజు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ రిలే నిరాహార దీక్షలు ఉద్దేశించి మాట్లాడారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా కళాకారుడు తాళ్ల సునిల్, కొండపల్లి లావణ్య మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రతినిధి గుంపుల మాలతి, ఎంఎస్పీ అంబేద్కర్ నగర్ అధ్యక్షులు మునిగె యాకుబ్, రాజు, మాదాసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకిస్తూ నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ఏఐసిసి సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ అలాగే నిత్యవసర వస్తువులపై ధరలు పెంచుతున్నందున ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన వరద బాధితులకు ఎటువంటి సహాయ సహకారాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రజలకు అందనందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనపై నిరసిస్తూ నర్సంపేటలోని వరంగల్ కూడలి వద్ద ధర్నా నిర్వహించి తదనంతరం నర్సంపేట రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారికి వినతిపత్రాన్ని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి సభ్యులు పెండెం రామానంద్, నియోజవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట, బ్లాక్ అధ క్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ఓర్సు అంజలిపాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మివ్రత వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 5,ప్రభాతవార్త



చెన్నారావుపేటలో శుక్రవారం వరలక్ష్మివ్రత వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్షపతి శాస్త్రి, సాయిశాస్త్రీల ఆధ్వర్యంలో లక్ష్మిదేవతకు వ్రత పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దంపతులు కంది విజయగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్‌కు పాలాభిషేకం చేసిన మోకుదెబ్బ గౌడ సంఘం నాయకులు

నెక్కొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ బహుజన వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి సెంటర్లో సీఎం కేసిఆర్ చిత్రపటానికి సరా వ్యాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ ప్రశాంత్‌గౌడ్ మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ జన్మదినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గీతాకార్మికులు యువతకు కార్పొరేషన్ రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారింగుల సురేష్, గడ్డం శ్రీనివాస్, కుదురు సాంబయ్యగౌడ్, ఎలికట్టి శ్రీనివాస్, కక్కెర్ల నాగయ్య, చెన్నకేశవులు, రాజేందర్, మధు, యాకయ్య, క్రాంతి పాల్గొన్నారు.

## నేటి నుండి ఎంసిపిఐయు జాతీయ సమావేశాలు

చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త



ఎంసిఐయు జాతీయ కమిటీ సమావేశాలు వరంగల్ పట్టణంలో నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఆ పార్టీ మండల నాయకుడు జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేటలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టడమే లక్ష్యమన్నారు. ప్రజా ధనాన్ని కొల్లగొడుతూ కేంద్రం కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పులుకుతుందన్నారు. ఇలా ప్రజల పక్షాన నిలిచి సమస్యలపై పోరాటం చేయడమే ఎంసిపిఐయు లక్ష్యమన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి సమావేశాలకు వస్తున్నందున సమావేశాలను విజయవంతం చేయాలన్నారు.

# ధరలు తగ్గించాలని కలెక్టరేట్ ముందు కాంగ్రెస్ ధర్నా

**ప్రజల గుండెలపై జిఎస్‌టి గుది బండ**

**బిజెపి ప్రభుత్వ చర్యలతో సామాన్యుల ఇక్కట్లు**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవళి రెడ్డి**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి**

*ములుగు, ఆగష్టు 5, ప్రభాతవార్త :*

ఏఐసిసి ఆదేశాల మేరకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశం మేరకు బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరల పెంపును నిరసిస్తూ కా ంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క కుమారుడు సూర్య హాజరైన ఈ సందర్భంగా పెంచిన సరుకుల ధరలు, పెట్రోల్, డీజీల్, వంట గ్యాస్ ధరలు తగ్గించాలని, నియోజకవర్గంలోని వరద బాధితులను ఆదుకోవాలని, డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరు చేయాలని, పంట నష్ట పరిహారం అందించాలనే డిమాండ్లతో కూడిన వినతి ప త్రాన్ని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి అధికార ప్రతినిధి రవళి రెడ్డి జిల్లా అధ్యక్షులు కుమార స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిత్యం ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువులతో పాటు ప్రతి వస్తువుపై ధరలు పెంచడం, వాటిపై జిఎస్‌టీ పెంచడం ఎంత వరకు సమంజసమని వారు మోడీ ప్రభుత్వాని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జడ్ ప్రేటీసీ నామా కరంచంద్ గాంధీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, చెన్నోజు సూర్యనారాయణ, సహకారం సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండీ. ఆయూబ్ ఖాన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## 20వ తేదీ వరకు గడువుకోరిన టిఆర్ఎస్

**హామీ ఇచ్చి గడువు పెంచడం ఏంటి ?**

**మండల సాధన సమితి కార్యదర్శి సతీష్**

*ములుగు, ఆగష్టు 5, ప్రభాతవార్త :*

మండల సాధన సమితి చేస్తున్న ఉద్యమ కార్యచరణకు స్పందించిన మల్లంపల్లి సర్పంచ్ చంద కుమార స్వామి అఖిలపక్ష సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చర్చించుకున్న అఖిలపక్ష నాయకులు, సాధన సమితి నాయకులు ఉద్యమ కార్యాచరణను మరింత ముందుకు తీసుకు వెళ్లే ప్రణాళిక పై చర్చించారు. మల్లంపల్లి మండలంపై హామీ ఇచ్చి గెలిచిన అధికార పార్టీకి సంబంధించిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సర్పంచ్ చంద కుమార స్వామి, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి తమ వైపు నుండి మరోసారి ప్రయత్నాలు చేస్తామని దానికి గాను ఈ నెల 20వ తేదీ వరకు ప్రభుత్వం మండలం ఏర్పాటు చేసే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా సాధన సమితి కార్యదర్శి కానుగంటి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పార్టీ అయిన టిఆర్ఎస్ వైఖరి సరైన విధంగా లేదని హామీ ఇచ్చి గెలిచిన వారు ఉద్యమంలో నైనా భాగస్వాములు గా హామీ ప్రకారం మండలాన్ని తీసుకురావాలని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీని నెరవేర్చకుండా తిరిగి గడువు కోరడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గొల్కొండ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ల్యాద శ్యాం రావు, ముత్యాల వెంకటేశ్వర్లు, డా. రవిబాబు, గొల్కొండ రవి, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, రాజిరెడ్డి, వనమ శ్రీనివాస్, చంద రాము, మహ్మద్ బాబుల్, సంపత్, అల్లపు రాజు, మల్లారెడ్డి, హరినాథ్, మహ్మద్ జానీమియా, శ్రీనివాస్ రెడ్డి, నత్తి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే సర్వాయి పాపన్న జయంతి

**ప్రభుత్వం అధికారిక నిర్వహణ**

**కెజికెఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి రవిగౌడ్**

*ములుగు, ఆగష్టు 5, ప్రభాతవార్త :*

20 సంవత్సరాల పోరాటాల ఫలితమే సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్, ప్రధానకార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న జయంతి డిమాండ్ ఆబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా ఈ నెల 3న సిఎం కేసిఆర్ స్పందిస్తూ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు అన్ని జిల్లాలలో అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. జయంతిని ప్రభుత్వమే అధికారికంగా జరుపుకునేలా చర్యలు తీసుకున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కెజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల వెంకటరమణ గౌడ్‌లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## యువత క్రీడాప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలి

**- సర్పంచ్ కడెం యాకయ్య**

*తొర్రూరు, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రీడా ప్రాంగణాలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో క్రీడాప్రాంగణం పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో అమ్మాపురం గ్రామంలో అత్యధికంగా విద్యార్థులు ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థులతో పాటు యువతీయువకులు క్రీడాప్రాంగణాలను సద్వినియోగం చేసుకొని శారీరక, మానసికంగా ధృడంగా ఉంటాయన్నారు.



## ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో రెండో శుక్రవారం మహిళలు ఎంతో పవిత్రంగా వరలక్ష్మీ వ్రతాలలో పాల్గొని భక్తిశ్రద్ధల మధ్య జరుపుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంతో పాటు పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో వారివారి గృహాలలో వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ పూజలను పురస్కరించుకొని మహిళలు కుటుంబం, పాడిపంట, పశుసంపద బాగుండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో నివసించాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు.






## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలుసేవాకార్యక్రమాలు

*రఘునాథపల్లి, ఆగష్టు5, ప్రభాతవార్త:*

లయన్ ్స క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలోజిల్లా గవర్నర్ లయన్ కన్నవర్వరాములు హాజరై కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోసుమారు వందకు పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి 34మందికి కళ్లఅద్దాలు, 23మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉందని సూచించారు. అట్టిరోగులకు క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ లండన్ హెండన్ సభ్యులు గజేవాడ శ్రీకాంత్ వారి పూర్వీకుల స్మారకార్థం ఏర్పాటు చేశారన్నారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ కూరెళ్ల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ మర్కాల యాదిరెడ్డి, పీజడ్సీ లయన్ గంద్ర శ్రీకాంత్, కార్యదర్శి శంకర్‌రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్, సీనియర్ సభ్యులు శంకరయ్య, చిరంజీవులు, శంకర్‌లింగం, శ్రీనివాస్, అనిల్‌కుమార్, లక్ష్మణ్, ప్రదీప్, రాజు, మధు, వేదకుమార్ పాల్గొన్నారు.



## పోకల వివాహ వేడుకల్లో పాల్గొన్న టూరిజం చైర్మన్

*రఘునాథపల్లి, ఆగష్టు5, ప్రభాతవార్త:*

తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా వరంగల్‌లోని ఓ వివాహ వేడుకకు హాజరయ్యే క్రమంలో శుక్రవారం జనగామ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ సోదరుని కుమార్తె వివాహం జరగగా ఆ వేడుకల్లో భాగంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకే అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, తెరాస మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, మం డల ప్రధాన కార్యదర్శి మూసికొట్ల విజయ్, మండల మహిళ అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల సోషల్‌మీడియా ఇన్‌చార్జి తిప్పారపు రమ్య, ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు లయన్స్‌క్లబ్ రఘునాథపల్లి అధ్యక్షుడు కూరెళ్లి ఉపేందర్, బచ్చు చిరంజీవులు, ఒరుగంటి శంకర్‌లింగం, గ్రామ ఉపసర్పంచ్ రాములు, బచ్చు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# 50 వసంతాలు పూర్తి చేసుకున్న నన్నపునేని

**- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని**
**- అంబరాన్నంటిన తూర్పు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు**
**- పాల్గొన్న డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు**



**పోచమ్మమైదానం, ఆగష్టు 05, ప్రభాతవార్త:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే పేదల పెన్నిది నన్నపునేని నరేందర్ 50వ పుట్టినరోజు సందర్భంగా వరంగల్ మహానగర పాలక డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పోరేటర్ల ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో భారీ కేక్ కటింగ్ చేసి వినూత్నంగా కార్యక్రమాలను నిర్వహించి ఆయనకు ఘనంగా 50వ పుట్టినరోజు ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేశారు. రాత్రి 11 గంటల నుంచి అర్థరాత్రి 2 గంటల వరకు సంబరాలు అంబరాన్ని అంటేలా తూర్పు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయని గాయకులు తెలంగాణ పాటలు, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌పై రచించిన పాటలతో కార్యకర్తలను, స్థానికులను హుషారు పరుస్తూ పాటలు పాడారు. ముఖ్యంగా స్థానిక కార్పోరేటర్ గందే కల్పనా నవీన్ ప్రత్యేకంగా తూర్పు ఎమ్మెల్యే ప్రతిమతో కూడిన భారీ సెట్టింగ్ లేజర్ లైటింగ్ షోను క్రేన్‌తో ప్రదర్శించడంతోపాటు వివిధ రకాల బాణాసంచాను కాల్చి తమ ఆత్మీయతను చాటుకున్నారు. అనంతరం తూర్పు ఎమ్మెల్యేపై ప్రేమతో మోడెం ప్రవీణ్ రాపించిన నరేందర్ అన్నకు ప్రేమతో అనే పాటను, అలాగే భోగి సువర్ణ సురేష్ అభిమానంతో రూపొందించిన పాటల సీడీని ఎమ్మెల్యే నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులతో ప్రజల దీవెనలతో ఎమ్మెల్యే అయ్యానని 1994నుంచి రాజకీయ ప్రజా జీవితంలో ఉన్నానని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేసే వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఉద్యమ సమయం నుంచి కేసీఆర్, కేటీఆర్ అడుగు జాడల్లో నడిచానని చివరి రక్తంబొట్టు ఉన్నంత వరకు ప్రజాసేవకే అంకితం అవుతానని పేర్కొన్నారు. అంతేకాకుండా అర్థరాత్రి సైతం లెక్కచేయకుండా ఎంతో ప్రేమతో తన జన్మదిన వేడుకలు నిర్వహించిన డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లుకు తరలివచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి భాగ్యలక్ష్మి, గందె నవీన్ కల్పన, సురేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజు యాదవ్, ఆకుతోట రామ తేజస్విని శిరీష్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పల్లం పద్మ రవి, ముష్కమల్ల అరుణ సుధాకర్, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ సురేష్, పోశాల పద్మ స్వామి గౌడ్, సిద్ధం రాజు, వస్కుల బాబు, ఎండీ పుర్ఖాన్, మరుపల్ల రవి, టీఆర్ఎస్ ముఖ్య నాయకులు చింతాకుల సునీల్ కుమార్, యెలుగం సత్యనారాయణ, గోరంట్ల మనోహర్, గోరంట్ల రాజు, కళ్యాణ్, డివిజన్ల అధ్యక్షులు, కార్యకర్తలు నన్నపునేని అభిమానులు వేడుకల్లో పాల్గొన్నారు.



# రక్తదానం మరొకరికి ప్రాణ దానం

**- ఈస్ట్ జోన్ డీసీపీ వెంకటలక్ష్మి**

**పరకాల, ఆగష్టు 5, ప్రభాతవార్త:** రక్తదానం ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోస్తుందని ఈస్ట్ జోన్ డీసీపీ వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంఎన్ రావు గార్డెన్‌లో పరకాల పోలీసులు రెడ్ క్రాస్ సొసైటి సౌజన్యంతో తలసేమియా బాదితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి డీసీపీ రక్తదానాన్ని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాధాలు జరిగిన సమయాలతో పాటు శస్త్ర చికిత్సల సమయంలో రక్తం లేక ఎందరో ఇబ్బందులు పడుతుంటారని వారి ఇబ్బందులను తొలగించేందుకు మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాన శిబిరంలో యువకులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారన్నారు. అనంతరం ఏసీపీ జూపల్లి శివ రామయ్య మాట్లాడుతూ దానాల కన్నా రక్తదానం మిన్న రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణాపాయంనుండి కాపాడగలమ రక్తఆనం చేయటం వలనల చేసిన వారికి ఉపయోగమే కాని నష్టం అయితే ఉండదని తెలిపారు. సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయటం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు కావున ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేసి ఆదర్శవంతులుగా ఉంటారని కోరుకుంటున్నారన్నారు. నావంతు బాధ్యతగా నేను రక్తదాతగా నాపేరునుఇ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐలు శివకృష్ణ, ప్రశాంత్, బాబు, రక్తదాంన చేసినందుకు డీసీపీ వెంకటలక్ష్మి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ జూపల్లి శివరామయ్య, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్‌రావు, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈ రక్తదాన శిభిరంలో పరకాల సిఐ పి.కిషన్, శాయంపేట సిఐ బి. శ్రీనివాస్‌రావు, ఆత్మకూరు సిఐ గణేష్, ఎస్ఐలు హరిప్రియా, వీరభద్రరావు, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ విజయపాల్‌రెడ్డి, కోశాధికారి, డా.పి. రాజేశ ్వర్‌ప్రసాద్, పాలకవర్గ సభ్యులు బండి సారంగపాణి, రెడ్ క్రాస్ జీవితకాల సభ్యుడు బిళ్ల రమణారెడ్డి, సర్పంచ్‌లు యూత్ పాల్గొన్నారు.



## ప్రజాశీస్సులతో అర్థ శతదినోత్సవ వేడుకలు

**- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** వరంగల్ ప్రజల ఆశీస్సులతో అర్థ శతదినోత్సవ జన్మదిన వేడుకలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతం అని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శుక్రవారం నగరంలో తన 50వ జన్మదిన వేడుకలు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కార్మిక కర్షకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా తల్లిదండ్రులు జన్మనిస్తే కేసీఆర్ రాజకీయ జన్మనుఇచ్చారని యాభైవ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు దశాబ్దాలుగా ప్రజా సేవతో పాటు రాజకీయ సేవ చేసుకునే భాగ్యం కలిగిందని, ప్రజా క్షేత్రంలో తన జీవితం గడుపుతానన్నారు. ఉద్యమ సమంయ నుంచి ఎంతటి కష్ట కాలంలోనైనా కేసీఆర్, కేటీర్‌లతోనే తన పయనం సాగిందని, ఇక ముందైన వారితోనే నా ప్రస్థానం అని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించిన తూర్పు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి చేసి తన రుణం తీర్చుకుంటానని, పార్టీకి నష్టం చేసే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. తననునమ్ముకున్న ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు వెంన్నంటి ఉంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. అధికారం శాశ్వతం కాదని, ఆదరాభిమానాలు సజీవమని ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు జన్మదిన వేడుకలు సందర్భంగా మరోమారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి



**జనగామ, ఆగస్టు5, ప్రభాతవార్త:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలంయలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు తెలియచేసేందుకు పదిస్టాల్స్ ఏర్పాటుచేయాలని, రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ స్టాల్స్‌లో సంక్షేమ పథకాలపై జిల్లా ప్రగతిని వివరించేందుకు ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక శాఖ ఏర్పాట్లను విద్యాశాఖ చేపట్టాలని ప్రశంసా పత్రాలను పంపిణీ చేసేందుకు శాఖల వారీగా ఉద్యోగులను ఎంపిక చేస్తూ పేర్లను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాప్రగతిని వివరించే సందేశంను రూపొందించేందుకు అవి చర్యలు తీసుకోవాలని సీపీఓ డీపీఆర్వోలను ఆదేశించారు. పోలీస్‌శాఖ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందని తెలియచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో పీడీ రాంరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ముంపు గ్రామాల ప్రజల వినతి

**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రామప్ప ముంపు గ్రామాల ప్రజలైన పాపయ్య పల్లె, సింగరకుంట పల్లె, కేశావాపూర్, బండారు పల్లి, జీవంతరావు పల్లె, పాల్సాబ్ పల్లె, ములుగు, జంగాల పల్లి, ఇంచర్ల, బరిగలోని పల్లె గ్రామాల ప్రజలు ములుగు జిల్లా కలెక్టరేట్ ఏఓను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. గత మూడు సంవత్సరాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రామప్ప నీటి కారణంగా గ్రామాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని, గ్రామాలు ఖాళీ చేయాల్సిన పరిస్థితి నెలకొందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ కూడా గ్రామాలకు వచ్చి ప్రజలకు మనోధైర్యం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గతంలో 163 వరంగల్ నుండి భద్రాచలం హైవే పై నుండి వరద నీరు పోవడం వలన ఇద్దరు యువకులు గల్లంతయ్యారని తెలిపారు. రామప్ప సరస్సును రిజర్వాయర్ చేయడంతో ప్రతి సంవత్సరం కొద్దిపాటి వర్షాలకు చెరువు నిండి మత్తడి పోస్తుందని అన్నారు. ఈ మద్య కాలంలో చెరువులోకి 40 ఫీట్ల నుండి 42 ఫీట్ల వరకు వరద నీరు చేరి పంటలు నీట మునిగి పోతున్నాయని తెలిపారు. రామప్ప చెరువు మత్తడి వెడల్పు చేయాలని, లోతు చేసి నీరు పోయేలా చర్యలు తీసుకోవాలని వారు ఏఓతో పాటు ఇరిగేషన్ సీఈ విజయ్ కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మాద్దుల రమేష్, ముసినపల్లి కుమార్ గౌడ్, కూనూరు అశోక్ గౌడ్, ఇంచర్ల సమ్మిరెడ్డి, కొరటాల వెంకట్రావు, సబ్బని రాంచందర్, సూత్రపు కరుణాకర్, అజ్మీర ప్రమీల శ్రీనివాస్, లావుడియా సమ్మయ్య, బాలకృష్ణ, పత్తి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో విధులు నిర్వహించాలి

**- జిల్లా ప్రత్యేకాధికారి ఎన్. లక్ష్మీనర్సింహ స్వామి**

**మరిపెడ, ఆగస్టు 05, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులకు వార్డెన్‌లు అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా ప్రత్యేకాధికారి ఎన్. లక్ష్మీనర్సింహ స్వామి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాలలోని కరగాయులు, బియ్యం నాణ్యతా ప్రమాణాలను, అట్లే వంటలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వీడి విద్యార్థులకు అందుబాటులో ఉండి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు అర్జున్, ఈశ్వరమ్మ, నాయకులు పెద్దబోయిన వీరబాబు, శ్రీనివాస్, సాధిక్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా క్షేత్రంలో అజేయుడుగా నిలవాలి

**- నగరంలో ఘనంగా తూర్పు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు**
**- నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్**



**వరంగల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 50వ జన్మదినం సందర్భంగా వరంగల్ నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మక్సూద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువాతో కల్పి బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తూర్పులో నిర్వహించిన ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నగరంలోని పలు డివిజన్లల్లో కేక్ కటింగ్ చేసి వివిధ రకాల పండ్ల పంపిణీ చేసే పేదలకు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నన్నపునేని నరేందర్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాని వారు తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా తనకంటూ ప్రత్యేక శైలీ ఏర్పర్చుకున్నారన్నారు. ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు కాపాడుకోవడంలో తనకు తానే సాటి అని, ప్రజా నాయకుడిగా తనకంటూ ముద్రవేయించుకున్నాడని అన్నార. ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ప్రజా క్షేత్రంలో అజేయుడుగా నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు యాకన్న, మైసమ్మ, ఎన్. మధు, మర్రి శ్రీనివాస్, సమీన, రేణుక, అంకూస్, చిన్న పటేల్, గుల్భా, అనిల్ అబ్బు, రాజ్‌కుమార్, వినయ్, లత ముఖ్య నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా న్యాయసేవ అధికారసంస్థ చైర్మన్ కె. రాధా దేవి**




**వరంగల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్ల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధా దేవి అన్నారు. శుక్రవారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ, కార్యదర్శి జీవి మహేష్ నాథ్అధ్యక్షతన వరంగల్ జిల్లా బార్అసోసియేషన్‌న్యాయవాదులతో ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంనతరం ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల సూచనల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలన్నారు. కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారిని ఎటువంటి ఒత్తిడిలకు గురిచేయకుండా రాజీ మార్గం ద్వారా కేసును పరిష్కరించుకునేలా న్యావాదులు సహాయపడాలని కోరారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహాసూచనల కొరకు అయిననూ న్యాయసేవాధికార సంస్థలను ఆశ్రయించి, న్యాయసలహాలు, సూచనలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌మోహన్, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్, పూర్వ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిసిన టీఎన్‌జీఓస్ నాయకులు



**వరంగల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 50వ జన్మదిన సందర్భంగా వరంగల్ జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షులుగజ్జెల రామ్‌కిషన్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువా కప్పి పూలదండలు బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ యావత్ వరంగల్ జిల్లా ఉద్యోగుల ఆత్మబంధువైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉంటూ భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఉద్యోగుల సహాయ సహకారాలతో నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని, భవిష్యత్తులోకూడా ఉద్యోగులందరూ కలిసికట్టుగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓస్ రాష్ట్ర సహాధ్యక్షుడు కోల రాజేష్ కుమార్, గౌడ్ కార్యదర్శి గాజె వేణుగోపాల్. కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షుడు గద్దల రాజు, సంయుక్త కార్యదర్శిలు దుర్గారావు, చంద్రారావు, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, ఎంజీఎం యూనిట్ అధ్యక్షులు రవికుమార్, సంగెంయూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు రామనాథం, ఉప్పలయ్య, ఐలయ్య చిరంజీవి, గణేష్, కిషన్, నాగేవ్వర్ రావు, భాను ప్రసాద్, మురళి, సాయికుమార్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శంకేషి రాజేష్, గజ్జెలకుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌లో ఘనంగా తూర్పు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**పోచమ్మమైదానం, ఆగష్టు 05, ప్రభాతవార్త:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ యాభైవ జన్మదినం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 22వ డివిజన్‌లో టీఆర్ఎస్ నాయకుడు ఇంచార్జ్ గీత విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి శాలువా కల్పి బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన జన్మదిన సందర్భంగా డివిజన్‌లో కేక్ కటింగ్ చేసి స్థానికులకు వివిధ రకాల పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో నన్నపునేని నరేందర్ ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్యనాయకులు సీహెచ్ కుమార్, మైస మొగిలి, జూపాక సురేష్, వంశీ, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రియతమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు

**- ఆటో ట్రాలీ ఉమ్మడిజిల్లా అధ్యక్షులుజరుపుల వీరస్వామి**

**వరంగల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** ఓరుగల్లు ముద్దుబిడ్డ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 50 సంవత్సరాల జన్మదిన సందర్భంగా ఆటో ట్రాలీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జరుపుల వీరస్వామి అధ్యక్షతన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇట్టబోయిన లింగన్న ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జన్మదిన సంధర్భంగా యూనియన్ నాయకులు నీలం సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ 50 మంది కార్మిక పక్షపాతి అయిన ఎమ్మెల్యే కలకాలం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ ఇమ్రాన్, నాంపల్లి, మధు, కే. సురేష్, నరేందర్, శ్రీను, స్వామి, అఖిల్, భిక్షపతి, రాజు, నాగరాజు, సాయి పాల్గొన్నారు.






## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నడికూడ,ప్రభాతవార్త:** పరకాల పోలీసు వారి ఆధ్వర్యంలో తలసేమియా భాదితుల కోసం నిర్వహించిన రక్త దాన శిభిరంలో నడికూడ మండల కేంద్రం నుండి 30 మంది ఆటో యూనియన్ సభ్యులు 20 మంది యూత్ సభ్యులు గ్రామ సర్పంచ్ ఊర రవిందర్ రావు ఆధ్వర్యంలో పాల్గొని తలసేమియా బాదితుల కోసం రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీసిపి వెంకటలక్ష్మి, ఏసిపి శివరామయ్య, సీఐ కిషన్, ఎస్సైలు ప్రశాంత్ శివక్రిష్ణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ హ్యూమన్ రైట్స్ కార్యదర్శిగా బాలినేని



**వరంగల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:** జాతీయ మానవహక్కుల తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రముఖ న్యాయవాది బీజేపి నాయకులు బాలినే శ్రీనివాస్‌రావు నియమితులయ్యారు. జాతీయ చైర్మన్ సన్నీషా నిషా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఇంత పెద్ద అవకాశాన్ని కల్పించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కులకు ఎలాంటి భంగం కల్గకుండా అలాగే కులమతాలకు అతీతంగా పనిచేస్తానని సంబంధించిన వ్యక్తులకు న్యాయం చేకూరేలా పోరాడుతానని ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజాశాంతికి భంగం కల్గిస్తే కఠిన చర్యలు

**- ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్**



**భీమదేవరపల్లి, ఆగష్టు 05, ప్రభాతవార్త:** సోషల్ మీడియా ద్వారా ప్రజా శాంతిని బంగం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని ముల్కనూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌మీట్‌లో ఎస్సై మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మండల నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు వదిలి వ్యక్తిగత అనుచిత వ్యాఖలు చేస్తే రెండు మార్గాల మధ్య విభేదాలు ద్వేషాలు రెచ్చగొట్టి ప్రజాశాంతి బంగం కల్గించే విధంగా సమాచారం పెట్టడం జరిగితే వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యక్తిపై సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్‌పై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకొని మూడు నుంచి ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించే విధంగా అవకాశం ఉటుందని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వీఆర్ఏలకు బీజేపి ఉపాధ్యాయుల సంఘీభావం



**ఎల్కతుర్తి, ఆగష్టు 05, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గత 12 రోజుల నుంచి నడుస్తున్న వీఆర్ఏల దీక్ష డిమాండ్లకు తెలంగాణ ప్రభుత్వం తెల్పినప్పటికీ వీఆర్ఏలకు వివిధ సంఘాలు పార్టీ నాయకులు మద్దతు ఇస్తున్నారు. మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా వీఆర్ఏలు నిరవధిక సమ్మె చేస్తున్న క్రమంలో భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు కుడితాడు చిరంజీవి కృష్ణమూర్తి ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు విష్ణుతో పాటు ఉపాధ్యక్షులు కుమారస్వామి నర్సింహులు ప్రధాన కార్యదర్శి ఉపేందర్, చంద్రకళ బొంకూరి రవీందర్ స్వాతి, మౌనిక, నర్మద రమేష్ కుమార్‌రాజయ్య వీఆర్ఏల సమావేశానికి హాజరయ్యారు.

జనగామ వార్త

# పేస్కేలు జీవో సాధించడమే అంతిమలక్ష్యం

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు5, ప్రభాతవార్త:*

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేది వీఆర్‌ఏలని జనగామ జిల్లా వీఆర్‌ఏల జాక్‌చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ అన్నారు. డివిజన్‌కేంద్రంలో కొనసాగుతున్న వీఆర్‌ఏ సమ్మె శిబిరాన్ని శుక్రవారం జయరాజ్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేస్కేల్‌జీవో సాధించే వరకు ఎట్టిపరిస్థితుల్లో సమ్మె విరమించేది లేదని తెలిపారు. పన్నెండు రోజులుగా వీఆర్‌ఏలు సమ్మెచేస్తున్నా సీఎం ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వీఆర్‌ఏలు చేస్తున్న పనికి, ప్రభుత్వం ఇస్తున్న జీతానికి పొంతనలేదన్నారు. తమ ఉద్యోగం పేరుకే పార్ట్‌టైం ఉద్యోగమని, కానీ 24గంటలు ఉద్యోగం చేస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేయడం ఖామన్నారు. కార్యక్రమంలో వీఆర్‌ఏల రాష్ట్ర సంఘం కోశాధికారి శ్రీధర్‌గౌడ్, మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము, శివ, రమ్య, యాదేశ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**– వీఆర్‌ఏల సమ్మెకు ఉద్యోగ సంఘాల మద్దతు..:**

**పాలకుర్తి..:**

పాలకుర్తి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏల నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరింది. రాష్ట్ర వీఆర్‌ఏల జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేసు_న్న వీఆర్‌ఏల నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్ కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెకు ప్రభుత్వఉద్యోగ సంఘాల నాయకులు తహసీల్దార్ బి.పాల్‌సింగ్, జిల్లా ట్రేసా అధ్యక్షులు బి.హరిప్రసాద్, ఎంపీడీవో అశోక్‌కుమార్, టీఎన్‌జీవోల సంఘం నాయకులు సిహెచ్.లింగయ్య, వెంకటేశ్వరచారి, టీఎస్‌యుటీఎఫ్ బాధ్యులు బాబయ్య, పి.నర్సయ్య, కారోబార్‌ల సంఘం అధ్యక్షుడు పూజారి సమ్మయ్య సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా వీఆర్‌ఏలతో చర్చలు జరిపి వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వీఆర్‌ఏల జేఏసీ చైర్మన్ టి.జయరాజ్, పీఆర్‌టీయునాయకుడు బి.వెంకటయ్య, రాష్ట్ర నాయకులు ఎ.శ్రీధర్, మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు సిహెచ్. మహేందర్, కార్యదర్శి ఎం.ప్రవీణ్‌కుమార్, కోశాధికారి సుభాష్, నాయకులు పాల్గొన్నారు.

**– వీఆర్‌ఏలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం..:**

జఫర్‌గడ్ : వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వీఆర్‌ఏ జేఏసీ జనగామ జిల్లా చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ అనా్నరు. జఫర్‌గడ్ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్‌ఏలు చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. జఫర్‌గడ్‌మండలంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్ర నాయకులు అంబాల శ్రీధర్‌గౌడ్ సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలు చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీఆర్‌ఏల పేస్కేల్, ప్రమోషన్, 55సంవత్సరాలు నిండిన వీఆర్‌ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేశ్వర్లు, కుల్లా కరుణాకర్, ఎడ్లరవి, చీపురు కృష్ణ, గొడుగు రాజారమేష్, వెంకటేష్, నజీర్ పాల్గొన్నారు.



## బండిసంజయ్ పాదయాత్రను విజయవంతం చేయాలి

*జనగామ టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:*

బీజేపీ జిల్లా కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జనగామజిల్లా అధ్య



క్షులు ఆరుట్లదశమంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లాలో ఈనెల 14వ తేదీనుంచి 22వ తేదీ వరకు బండిసంజయ్ పాదయాత్ర కొనసాగుతుందని, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ మూడు నియోజకవర్గాల్లో ఈ పాదయాత్ర కొనసాగుతుందని, ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని వారు తెలిపారు. మూడు అసెంబ్లీలకు సంబంధించి జోనల్ ఇన్‌చార్జిలతో పాటు జనగామ నియోజకవర్గానికి సంబంధించి వెంకటరమణి వీరెల్లి చంద్రశేఖర్‌రావు, పాపారావు, పాలకుర్తినియోజక వర్గానికి కూన శ్రీశైలంగౌడ్, మాజీ ఎమ్మెల్యే గంగిరెడ్డి, ఎర్ర మహేష్, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర ్గంకు రవీంద్రనాయక్, మాజీ ఎంపీదేశ్‌పాండే తదితరులను పాదయాత్రకు ప్రచారీలుగా వ్యవహరిస్తారని వారు తెలిపారు. పాదయాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్‌ఎన్.రెడ్డి, సరికొండ విద్యాసాగర్‌రెడ్డి, ఉడుగుల రమేష్, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, కర్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా వరలక్ష్మీవ్రతం పూజలు

*జనగామ కల్చరల్, ఆగస్టు5, ప్రభాతవార్త:*

జనగామ జిల్లాకేంద్రంలోని పలు దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతంను మహిళలు అత్యంత భక్తిశ్రద్దల నడుమ నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేకపూజలు, కుంకుమార్చనలు, నైవేద్యాలు, ఒడిబియ్యంపోసి అమ్మవారికి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లాకేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి మహిళలు ఒడిబియ్యంపోసి చీరలు సమర్పించి కుంకుమార్చనలు, ప్రత్యేక అర్చనలతో అమ్మవారి ఆశిస్సులు పొందారు. రెండవ శుక్రవారమైన వరలక్ష్మీవ్రతం సందర్భంగా మహిళలు వర్షాన్ని సైతం లెక్కచేయక అధికసంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు సమర్పించారు.

**–తిరుమలనాథుని గుడిలో వైభవంగా వరలక్ష్మీవ్రతం**

**స్టేషన్‌ఘన్‌పూర్ :**

శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా స్థానిక తిరుమలనాథ స్వామి దేవాలయంలో మహిళలందరు సామూహికంగా వరలక్ష్మీవ్రతం, కుంకుమపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. మంగళహారతులతో అమ్మవారిని కీర్తించారు. పూజారి రామానుజాచార్యులు మహిళలచే ప్రత్యేకపూజా కార్యక్రమాలను చేయించారు. ఈ కార్యక్రమంలో భక్తులు యాదజయశ్రీ, సరాబు అరుణ, గన్ను జయలలిత, సునీత, కళావతి, గోలిపద్మ, అయిత సరిత, జ్యోతి, విజయలక్ష్మీ, స్వప్న, రేవతి, అరుణ, రజిత, మంజుల, నిఖిల, పద్మ, హేమలత పాల్గొన్నారు.



## దురుసుగా ప్రవర్తించిన సీఐపై చర్యలు తీసుకోవాలి

*జనగామ, ఆగస్టు5, ప్రభాతవార్త:*

దురుసుగా ప్రవర్తిస్తున్న జనగామ సీఐ శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన నాయకులు ముప్పిడి మల్లేశం ముదిరాజ్ డిమాండ్ చేస్తూ సంబంధిత పోలీసు ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం జనగామలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండురోజుల కిందట స్థానిక ఎస్‌ఎస్‌కె ఆస్పత్రిలో జరిగిన సంఘటనలోస్థానిక సీఐ తన అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడైన నీల రాంమనోహర్‌పై దురుసుగా ప్రవర్తించారన్నారు. ఆగాపేట గ్రామానికి చెందిన ముప్పిడి యాదగిరి చికిత్సకోసం ఎస్‌ఎస్‌కె హాస్పటల్‌లో చేరితే ఆ ఆస్పత్రి యాజమాన్యం వరంగల్‌కు రెఫర్‌చేశారు. తరువాత ఆ బాధితుడిని ఎస్‌ఎస్‌కె హాస్పటల్ ఆంబులెన్స్‌లో వరంగల్‌కు తరలించే క్రమంలో రఘునాథపల్లి సమీపంలో బోల్తాపడి అందులో ముప్పిడి యాదగిరి మృతిచెందగా మిగతా నాలుగురికి గాయాలై వరంగల్‌లో చికిత్స పొందుతున్నారు. మృతుడి తరుపున బంధువులు మృతదేహాన్ని ఎస్‌ఎస్‌కె హాస్పటల్‌కు తీసుకవచ్చి యాజమాన్యంతో మాట్లాడుతుండగా అందుకు సంఘం పెద్దమనిషిగా వచ్చిన నీల రాంమనోహర్‌ను గల్లపట్టుకుని జీపులోనికి నెట్టి పీఎస్‌కు తరలించి నాలుగు గంటలు స్టేషన్‌లోనే పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. నేను సంఘం నాయకుడిని, ప్రజాప్రతినిధి భర్తనని బాధితులు తమ బంధువులని వారికి సర్ది చెప్పేందుకు వచ్చానని చెప్పినప్పటికీ సీఐ శ్రీనివాస్ నీల రాంమనోహర్‌ను ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడని ఆవేదన వ్యక్తంచేశారు. సీఐపై చర్యలు తీసుకోవడంతోపాటు మృతికి కారణమైన ఆస్పత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లాయువజన నాయకులుపిట్టల సురేష్, కాయితాల అజయ్‌కుమార్, కాయితాల మల్లికార్జున్, దాసరి అశోక్ పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే

### -ప్రజలపై పన్నుల భారం మోపుతున్న ప్రభుత్వాలు

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు5, ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానలను నిరసిస్తూ పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు పీసీసీ సభ్యులు గంగారపు అమృతరావు, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌కేంద్రంలో బస్టాండ్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర సరుకులతోపాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డివిరుస్తుందన్నారు. అటు కేంద్రం, ఇటు బీజేపీ రాష్ట్రంలో టీఆర్‌ఎస్ రెండు పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర సరుకుల ధరలుపెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని కాంగ్రెస్‌పార్టీ తరుపున డిమాండ్‌చేశారు. ఎమ్మెల్యే రాజయ్యకు పుట్టగతులు ఉండవని, కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌పార్టీని తిట్టడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీ రాజకీయ బిక్షపెడితే ప్రాంతీయపార్టీ తెరాసలో చేరి ఉపముఖ్యమంత్రిపదవిని పొంది ఎమ్మెల్యే పదవి కాలిచెప్పుతో సమానమనడం సిగ్గుచేటన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై రాబోయే రోజుల్లోపెద్దఎత్తున ఉద్యమించి ఇరుపార్టీలను గద్దె దించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, మాజీ జడ్పీటీసీ జగదీశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ దిలీప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, జిల్లానాయకులు కట్లశ్రీనివాస్, భేతి రత్నాకర్‌రెడ్డి, సింగపురం వెంకటయ్య, నాగయ్య, రాజుపాల్గొన్నారు.



# విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-ఏఐసిసి కార్యదర్శి,

మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

-కాటారంలో విఆర్ఏల

దీక్షకు సంఘీభావం

కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త

విఆర్ఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలో విఆర్ఏల నిరవధిక దీక్ష వద్దకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..టిఆర్ఎస్ అస్థవ్యస్థ పరిపాలనలో రెవెన్యూ వ్యవస్థను ఆగమాగం చేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కోని విఆర్ఏలు అడిగే న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. విఆర్ఏలకు అండగా నిలబడాల్సిన బాధ్యత టిఆర్ఎస్ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విఆర్ఏలు ముందుండి నిలబడి పోరాటం చేశారన్నారు. విఆర్ఏలు సుమారు 99శాతం దళిత, బలహీన వర్గాలకు సంబంధించిన వారే ఉన్నారన్నారు. విఆర్ఏల న్యాయమై పరమైన డిమాండ్ల విషయంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. అనంతరం కాటారం, గారెపల్లి గ్రామాల్లో ఇటీవలె మరణించిన పలు కుటుంబాలను శ్రీధర్‌బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు మహేష్ రవీందర్ రావు, జాడీ మహేశ్వరి-రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కొట్టె శ్రీహరి, సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, వేమునూరి రమేష్ రెడ్డి, బాసాని రఘువీర్, నాయకులు చీమల రాజు, మంత్రి నరేష్, కడారి విక్రమ్, జాడీ రాజేష్, పసుల మొగిలి, కాసగోని శశీ, తొట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన ఎంపిఓ

మహాముత్తారం, ఆగష్టు 5, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య ఆకస్మీకంగా తనిఖీ చేశారు. గ్రామంలో వాటర్ ట్యాంక్ శుభ్రపరుచడాన్ని మరియు బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించడం తదితర పనులను క్షేత్రసాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గనపాక కిషోర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కేసిఆర్

-మండలంలో రూ.10వేల

చొప్పున పరిహచం అందజేత

-కేసిఆర్‌కు కృతజ్ఞతలు

తెలిపిన జవ్వాజి తిరుపతి

పలిమెల, ఆగష్టు 5, ప్రభాతవార్త

గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా గోదావరి ఉప్పొంగి వరదలు వచ్చి పంటలు దెబ్బతిని పలిమెల మండలంలోని గ్రామాలు ముంపునకు గురై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వం ముందు చూపుతో గ్రహించి అధికారులు ఎటువంటి ప్రాణనష్టం జరుగుకుండా అందరిని అలెర్ట్ చేశారు. పేద ప్రజలు నిరాశ్రయులైన వారిని గుర్తించి పిఎం కేసిఆర్ పలిమెల మండలం మొత్తాన్ని ముంపు మండలంగా ప్రకటించి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి సర్వే చేయవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో ఉన్న ప్రతి కుటుంబానికి రూ.10వేలు వచ్చే విధంగా నివేదిక తయారు చేసి అధికారులు ప్రభుత్వానికి పంపించారు. దీంతో ప్రభుత్వం వెంటనే నిరాశ్రయులైన వారి ఖాతాల్లో రూ.10వేల చొప్పున జమ చేసి కేసిఆర్ పేద బడుగుల పక్షపాతి అని నిరూపించుకున్నారన్నారు. ఈసందర్భంగా పలిమెల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మాట్లాడుతూ..వరివారం అందేలా చూసిన సిఎం కేసిఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి పలిమెల మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీని, కేసిఆర్ నాయకత్వాన్ని బలపర్చవలసిన అవసరం ఉందని పలిమెల మండల ప్రజలను కోరారు.



# దోమల నియంత్రణకు ములుగుపల్లిలో ఫాగింగ్

మహాముత్తారం, ఆగష్టు 5, ప్రభాతవార్త



దోమల నియంత్రణ కోసం మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ..గ్రామంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెడిపోయిన వస్తువులు, కూలర్లు, టెంకాయలు మొదలగు వంటి వాటిని ఇంటి పరిసరాల్లో ఉంచరాదని, దీంతో దోమల వ్యాప్తి అధికమై ప్రజలు అనారోగ్యం భారిన పడే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పలిమెలలో ఫ్రైడే..డ్రైడే

పలిమెల, ఆగష్టు 5, ప్రభాతవార్త



పలిమెల గ్రామ పంచాయతీలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని అన్ని వార్డులలో చెత్తను తొలగింపజేశారు. అదేవిధంగా డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్ట్ చేశారు. వర్షాకాలంలో వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, వేడి వేడి అన్నంను ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త



కాటారం మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శుక్రవారం అందజేయడం జరిగిందని కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు. చింతకాని గ్రామానికి చెందిన నిడిగొండ సత్యనారాయణకు రూ.60వేలు, జాదరావుపేటకు చెందిన జాకని నరేందర్‌కు రూ.53వేలు, అంకుషాపూర్‌కు చెందిన గుంటి పోచయ్యకు రూ.9వేలు, గంగారంకు చెందిన తెప్పెల సరోజనకు రూ.40,500లు, గంట్లకుంటకు చెందిన అజ్మీర శ్రీకాంత్‌కు రూ.60వేలు, పోతుల్వాయికి చెందిన కొత్త అరుణ్‌కు రూ.42వేలు మంజూరు కాగా వారికి చెక్కులను అందజేసినట్లు ఎంపిపి సమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు ధన్వాడ మాజీ ఎంపిటీసీ కుమ్మరి అశోక్, కాంగ్రెస్ నాయకులు కుంభం రమేష్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న ఎంపిపి

మహదేవపూర్, ఆగష్టు 5, ప్రభాతవార్త

శ్రావణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతంను పురస్కరించుకొని మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు మహదేవపూర్ మండలకేంద్రంలోని రామాలయంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వత్రంలో పాల్గొన్నారు. మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని నోముకొని ఒకరికొకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈసందర్భంగా మండల ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎంపిపి ప్రకటించారు. ఈఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు మరియు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

పలిమెల, ఆగష్టు 5, ప్రభాతవార్త

పలిమెల మండలం వెంచంపల్లి ప్రాథమిక పాఠశాలలో నోట్ పుస్తకాలు లేకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయుడు చిరంజీవి తెలుపగా గారెపల్లికి చెందిన శ్రీ శ్రీనివాస ప్రింటింగ్ ప్రెస్ యజమాని పడకంటొ అంజలి-ప్రకాష్ గుప్తా స్పందించి, పాఠశాలలో ఒకటి నుండి అయిదవ తరగతి వరకు చదువుతున్న సుమారు 21మంది విద్యార్థులకు 4రకాల నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్‌లు సర్పంచ్ నరేష్ చేతుల మీదుగా అందజేశారు. సకాలంలో స్పందించి నోట్‌బుక్స్ అందజేసిన పడకంటి అంజలి-ప్రకాష్, విద్యార్థుల ఇబ్బందులను ప్రకాష్ దృష్టికి తెచ్చిన కాటారంకు చెందిన నెలరేడు, ప్రధానోపాధ్యాయుడు చిరంజీవికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# 15వ రోజుకు చేరిన దీక్షలు

*భూపాలపల్లి, ఆగస్టు05, ప్రభాతవార్త*

మోసపూరిత వాగ్దానాలతో గద్దె ఎక్కిన బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్దత కల్పించాలని ఎంఎస్‌పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ అంబాల చంద్రమౌళి డిమాండ్ చేశారు. జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహారదీక్షలు 15వ రోజుకు చేరాయి. కాగా



శుక్రవారం కళ్లకు గంతలు కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ మోడి ప్రభుత్వం తక్షణమే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేశారు. లోక్‌సభలో పూర్తి స్థాయి మెజార్టి ఉన్నప్పటికి బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడంలో జాప్యం చేయటం పట్ల మాదిగలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ ప్రభుత్వం నాన్చివేత వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్, నాయకులు కాల్వ రవీందర్, గాజుల బిక్షపతి, రేణుకుంట్ల కోమురయ్య, బొల్లి బాబు, కొయ్యాల సత్యం, దోర్నాల సారయ్య, శాస్త్రాల తిరుపతి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*

33కేవి లైన్ వల్లెంకుంట, తాడిచర్ల ఫీడర్ మరమ్మత్తులలో భాగంగా నేడు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ దేవరనేని సంపత్ రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ధన్వాడ, రుద్రారం, గంగారం, దామెరకుంట, అన్నారం బ్యారేజీ గేట్లు, వల్లెంకుంట, మల్లారం, పెద్దతూండ్ల, తాడిచర్ల మరియు ఏఎమ్మార్ తాడిచర్ల సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రత వేడుకలు

*మహదేవపూర్, ఆగష్టు 5, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయ కళ్యాణ మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మహిళలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఒకరికొకరూ వాయినాలు ఇచ్చిపుచ్చుకు న్నారు. అదేవిధంగా సుహసినీలు పూజా కార్యక్రమం నిర్వహించుకొని అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, స్థానిక మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహదేవపూర్, ఆగష్టు 5, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం 33కేవి ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరా యం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ దేవరనేని సంపత్ రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

## కొనసాగుతున్న విఆర్‌ఏల దీక్షలు

*భూపాలపల్లి, ఆగస్టు05, ప్రభాతవార్త*

పేసే ౹ల్ అమలు చేయాలని కోరుతూ విఆర్‌ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విఆర్‌ఏలు నిరవధిక సమ్మెకు దిగగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దీక్షలు గురువారం నాటికి 12వ రోజుకు చేరాయి. విఆర్‌ఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలోని తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రెవిన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు మల్యాల రాజు, ఉపాద్యక్షుడు కలువల శ్రీను, ప్రధాన కార్యదర్శి పక్కల మొగిలి, సభ్యులు, పొనగంటి మోహన్‌బాబు, వరుణ్, రాజేష్, రూప, రజిత, స్వరూప, సాయిలు, కరుణ, సౌందర్య, గిరి, శ్రావణ్, మదు, రాజుకుమార్, కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

*భూపాలపల్లి, ఆగస్టు05, ప్రభాతవార్త*



భూపాల పల్లి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఏహెచ్‌టియు భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ వాసుదేవరావు, ఎస్‌ఐ ఉర్మిళ పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు, బాండెడ్ లేబర్, బాల కార్మిక మానవ అక్రమ రవాణ, గంజాయి నివారణ, మహిళలపై దాడులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హక్కుల సాధనకై ఉద్యమించండి

*భూపాలపల్లి, ఆగస్టు05, ప్రభాతవార్త*



బీసీ హక్కుల సాధనకై ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి నేదునూరి రాజమౌళి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మొదటి మహాసభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ జనాబాలో 52 శాతం ఉన్న బీసీలకు అభివృద్ధి ఫలాలు అందటం లేదని, పాలక ప్రభుత్వాలు బీసీల హక్కులను హరించే విధంగా విధానాలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. చట్టసభల్లో బీసీల ప్రాధాన్యత తగ్గుముఖం పడుతుందని, బీసీ బందును అమలు చేసి బీసీల పక్షాన ఉన్నట్లు ఆయా ప్రభుత్వాలు నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రుణాలను అందజేయాలని, విద్య, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శి పైండ్ల శాంతికుమార్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి క్యాతరాజు సతీష్, సొతుకు ప్రవీణ్, భీమనాదుని సత్యనారాయణ, వేముల ప్రశాంత్, పెరుమాండ్ల రాజయ్య, నబి, జమలాపురం రమేష్, పన్నాల కుమారస్వామి, రాములు, కోటిలింగం, రాజేందర్, భగత్ పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కల్గిస్తున్నారంటూ ఫిర్యాదు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

విధుల్లో ఉన్న యూనిఫాం అధికారులను బెదిరింపులకు గురి చేస్తున్న జీ వీ వంశీకృష్ణపై చర్య తీసుకోవాలని తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్, తెలంగాణ రేంజ్ ఫారెస్ట్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం భూపాలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంచిర్యాలకు చెందిన జీ వీ వంశీకృష్ణ అక్రమంగా రిజర్వ్ అడవిలోకి ప్రవేశించడమే కాకుండా విధుల్లో ఉన్న యూనిఫాం అధికారులని లైసెన్స్ గుండాలుగా, దావూద్ గ్యాంగ్ అని సంబోదిస్తూ విధులకు ఆటంకం కలిగిస్తూ సోషల్ మీడియా ద్వారా అటవీశాఖ అధికారుల మర్యాదకు భంగం కలిగించే విధంగా చేస్తున్నారని ఆరోపిస్తూ తీవ్రంగా ఖండించారు. అదే విధంగా జిల్లా, సర్కిల్ ఉన్నతాధికారులని కించపరిచే విధంగా విధుల పట్ల నిక్కచ్చిగా వ్యవహరించడమే నేరమన్నట్లుగా మానసికంగా వేదిస్తూ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నందున సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌కు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయటం జరిగిందని యూనియన్ ప్రసిడెంట్ ఎస్‌పి సతీష్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ ఆనంద్, సెక్రటరీ బి శ్రీనివాసరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరి సుమన్, ట్రేజరర్ వనజలు వివరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### -పిహెచ్‌సి వైద్యాధికారి డా.నిహారిక

*రేగొండ, ఆగష్టు 5, ప్రభాతవార్త*



మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల లింగాల బాలికల హస్టల్లో రేగొండ పిహెచ్‌సి వైద్యాధికారి డా.నిహారిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారం. ఈశిభిరంలో 60మంది విద్యార్థినీలను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. ఐదుగరు విద్యార్థినీలకు రక్త పూతలను సేకరించారు. ఈకార్యక్రమంలో డా.విష్ణువర్ధన్, సిహెచ్‌ఓ లింగారెడ్డి, సూపర్‌వైజర్ రాము, ఏఎన్‌ఎం భాగ్య, హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల్ రెడ్డి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొర్లవీడుగా సర్పంచ్‌గా మైనోద్దిన్

*భూపాలపల్లి, ఆగస్టు05, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామ సర్పంచ్‌గా ఎండి మైనోద్దిన్ శుక్రవారం పదవీ బాద్యతలు చేపట్టారు. సర్పంచ్‌గా పదవి భాద్యతలు చేపట్టిన ఎండి మైనోద్దిన్‌ను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి, మాజీ టిఆర్ఎస్ మండల అద్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, నాయకులు బండి శ్రీనివాస్, పింగిలి రవీందర్‌రెడ్డి, పినగాని నర్సయ్య, లక్కాకుల శ్రీనివాస్, రాజబాబు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరె కులస్థులకు సముచిత స్థానం

### -అరెకుల సంఘం రాష్ట్ర నాయకులు మటికే సంతోష్

*రేగొండ, ఆగష్టు 5, ప్రభాతవార్త*



టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరె కులస్థులకు సముచిత స్థానం కల్పిస్తుందని ఆరెల కులసంఘం రాష్ట్ర నాయకులు, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ మట్టికే సంతోష్ అన్నారు. శుక్రవారం రేగొండ మండలకేంద్రంలో ఆరె కులసంఘం ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. హంగే మహేందర్‌ను జిల్లా రైతు బంధు కో-ఆర్డినేటర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, వరంగల్ జెడ్పీ ఛైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. హింగే మహేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మటికే సంతోష్, కుసుంబ రంజిత్, జిల్లా అధ్యక్షులు వంచనగిరి వీరేశం, మండల అధ్యక్షులు రఘుసాల తిరుపతి రావు, నాయకులు వాడికారి కిషన్ రావు, మరిగిద్దే రామారావు, శ్యామ్‌రావు, మోహన్ రావు, రాజేశ్వర్ రావు, ఓన్నాల శివాజీ, ద్యాగం శ్రీనివాస్, ఏరాబాటి రాజు, రవి, అంబీరు రవి, గడ్డే శివాజీ, గుజ్జులా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

*గూడూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త*

బురద పొలంలో దిగబడిన ట్రాక్టర్‌ను మరో ట్రాక్టర్‌తో తీయబోయే ప్రయత్నంలో ట్రాక్టర్ బోల్తాకొట్టి డ్రైవర్ మృతి చెందిన విశాద సంఘటన మండలంలోని తాళ్లపాటితండాలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, తండావాసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తండా శివారులోని ఓ పొలంలో దున్నుతున్న ట్రాక్టర్ ఒకటి బురదలో దిగబడిపోయిన క్రమంలో ఆ ట్రాక్టర్‌ను బయటకు లాగేందుకు పక్కనే మరో పొలంలో దున్నుతున్న ట్రాక్టర్ సాయం కోరారు. ట్రాక్టర్‌ను లాగేందుకు చేస్తున్న ప్రయత్నంలో లాగుతున్న ట్రాక్టర్ లోడ్ ఎకు ౹వై ఇంజన్ పైకిలేచి బోల్తా పడినట్లు తెలిపారు. ఈ సంఘటనలో తాళ్లపాటితండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ అజ్మీర హరిలాల్ (30) ట్రాక్టర్ కింద పడి గాయపడగా అతనిని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. మృతుడు హరిలాల్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పండుగపూట చోటు చేసుకున్న ఈ ప్రమాద సంఘటన తాళ్లపాటితండావాసులను తీవ్ర విశాదానికి గురిచేసింది. ఇదిలా ఉండగా మృతుడి భార్య లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం సెల్ఫ్ యాక్సిడెంట్ కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ సతీష్‌గౌడ్ తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలలో మహిళా హెడ్‌మాస్టర్‌ను నియమించాలి

*మహబూబాబాద్, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో మహిళా ప్రధానోపాధ్యాయురాలిని నియమించాలని శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని గూడూరు మండలం, మట్టెవాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ జిల్లా కార్యాలయంలో ఇంచార్జి ఎస్ఎంవోగా విధులు నిర్వహిస్తున్న వీరులాల్‌ను మరో ఇంచార్జిగా బాలికల పాఠశాల బాధ్యతలను ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా ప్రధానోపాధ్యాయురాలిని నియమించి వీరులాల్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పైండ్ల యాకయ్య, చిత్తాది సోమన్న, ఆంగోతు చందూలాల్, మంద శశి, గుగులోతు సూర్యప్రకాశ్, తదితరులు ఉన్నారు.



## నూతన జాతీయ విద్యావిధానం దేశానికే ముప్పు

**- తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకురాలు ఎస్. కవిత**

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

నూతన జాతీయ విద్యావిధానం 2020లో ఉన్న అంశాలు యువతను శాస్త్రీయ దృక్పథం నుండి దూరం చేయడం వలన దేశాభివృద్ధికి ముప్పు వాటిల్లుతుందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర నాయకురాలు ఎస్. కవిత అన్నారు. శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని నీరు కారుస్తూ ప్రైవేట్, విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించేలా ఉందన్నారు. ధార్మిక సంస్థల ముసుగులో దేశవ్యాప్తంగా విద్యాసంస్థలను సరస్వతి, శిశు మందిరాలుగా మార్చడానికి ప్రయత్ని స్తున్నారని ఆరోపించారు. విద్య కాషాయికరణ ఎజెండాతో రూపొందిన విధానాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సుంచు శ్రీశైలం, భాస్కర్, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణమూర్తి, మైస శ్రీనివాస్, మధు, చైతన్య, సాయికుమార్, విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, బి. రమేష్, లక్ష్మయ్య, విద్యాసాగర్, గోవర్ధన్, తదితరులు ఉన్నారు.



## మధ్యతరగతి ప్రజలు బతకలేని విధంగా ధరల పెంపు

**- మానుకోటలో కాంగ్రెస్ భారీ ర్యాలీ**

*మహబూబాబాద్ రూరల్, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ పేద, మధ్యతరగతి ప్రజలు బ్రతకలేని విధంగా నిత్యావసర సరుకుల ధరల పెంపుదల చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్ధార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిదన్నర సం॥లలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక రకాల వస్తువులపై ధరలు పెంచడం వలన పేదప్రజలు కొనలేని పరిస్థితులలో ఉన్నారన్నారు. అందుకే పెంచిన ధరలను తగ్గించేవరకు ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. అనంతరం తహశీల్ధార్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి, పట్టణాధ్యక్షులు పోతురాజు రాజు, డా॥ భూక్యా మురళీనాయక్, గణపురపు అంజయ్య, దస్రు నాయక్, సునావత్ రమేష్ నాయక్, ప్రసాద్, చలమల నారాయణ, రాజవర్ధన్, మీసాల సురేష్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

*మరిపెడ, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య తండ్రి జిన్న ఇద్దయ్య (90) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ మృతుని ఇంటికి చేరుకొని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, నాయకులు గుగులోతు రాంబాబు, లతీఫ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**- మద్దతు పలికిన ఉపాధ్యాయ సంఘాలు**

*తొర్రూరు, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

గత పన్నెండు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఉపాధ్యాయ సంఘ నాయకులు సైదులు, వీరన్నలు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని తహశీల్ధార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు ఉపాధ్యాయ సంఘాల సంపూర్ణ మద్దతు తెలియచేసిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వీఆర్ఏల పాత్ర కీలకమైందని ప్రభుత్వం వెంటనే స్పందించి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అనంతరెడ్డి, సుధాకరాచారి, రవీందర్ రెడ్డి, ప్రభాకర్, ఎండీ ఇబ్రహీం, స్వామి, వీఆర్ఏల నాయకులు శ్రీనివాసరావు, సతీష్, ప్రవీణ్ కుమార్, పాషా, ఉపేంద్ర, శోభ పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అటవీ సంరక్షణ నియామకాలను వెంటనే ఉపసంహరించుకోవాలి

**- అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న**

*మహబూబాబాద్, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

ఆదివాసి అటవీ ప్రాంత ప్రజల హక్కులను కాలరాసి విలువైన అటవీ




సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టాలని కేంద్రంలోని ప్రధాని తీసుకువచ్చిన అటవీ సంరక్షణ నియామకాలు 2022 వెంటనే రద్దు చేయాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండు చేశారు. శుక్రవారం పార్లమెంటు సమావేశా లలో బిల్లును ప్రవేశపెట్టి రాష్ట్రపతి ఆమోదముద్ర వేసుకోవాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దీనిని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.

## కరోనా నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

*చినగూడూరు, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

కరోనా మహమ్మారి వల్ల గత రెండు సంవత్సరాల కాలంగా అనేక ఇబ్బందులు పడ్డారని ఇలాంటి సమయంలో కరోనా నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఏఎన్ఎంలు శ్యామల, నర్సుభాయిలు అన్నారు. శుక్రవారం మండలంలోని జయ్యారం గ్రామంలో కరోనా నియంత్రణ కోసం బూస్టర్ డోసులను ప్రజలకు వేశారు. అనంతరం వారు మాట్లా డుతూ ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించాలని, ఇంటి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జలుబు, దగ్గు, జ్వరం ఇతర లక్షణాలున్నవారు ఉచితంగా ప్రభుత్వ ప్రాథ మిక వైద్యశాలలో పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతలో బాధ్యతాయతంగా వ్యవహరించాలి

*గార్ల, ఆగష్టు5 ప్రభాతవార్త:*

ఇంటి పరిసరాలలో నిలువ నీటిని తొలగించి పరిసరాల పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తు పంచాయితీకి సహకరించాలని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిడిఓ రవీందర్ సూచించారు. డ్రైడేఫ్రైడేలో భాగంగా శుక్రవారం స్థానిక వార్డులలో ఆరోగ్య, పంచాయితీ సిబ్బందితో ఇంటింటి సర్వే చేపట్టి ఇంటి పరిసరాలలో నిలువ నీటిని తొలగించి అవగాహన కల్పించారు. మురుగు కాలువల వెంట బ్లీచింగ్ చేసి కాలువనీటిలో ఆయిల్ బాల్స్‌వేసి అవసరం లేని, పాడైపోయిన వస్తువులను నిలువ ఉంచరాదని, కూలర్లు, టైర్లు, కొబ్బరి బొండాలలో వర్షపు నీరు చేరి దోమలు నిలువ చేరుతాయని వీటి వల్ల ప్రమాదం ఉందని వాటిని తొలగించుకోవాలని ఆవగాహన కల్పించారు. సీజన్ వ్యాధులు భరిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో శ్రద్ధచూపాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్‌బేగ్, ఏఎన్ఎం పి.పద్మ, పంచాయితీ బిల్‌కలెక్టర్ కిషోర్, ఆశాలు, పంచాయితీ సిబ్బంది, తదితరులున్నారు.

# అర్ఎస్ఎస్ జిల్లా కోఆర్డీనేటర్‌కు పుత్ర వియోగం

### అంత్యక్రియల్లో ఎమ్మెల్యే,పలువురు నాయకులు

నెల్లికుదురు, ఆగష్టు 5,ప్రభాతవార్త

జిల్లా రైతుబంధు కోఆర్డీనేటర్ భూక్య బాలాజీ నాయక్‌కు పుత్ర వియోగం జరిగిన సంఘటన మండలంలోని జామతండా శివారులో ధాన్యతండాలో చోటు చేసుకుంది.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం భూక్య వినోద్ (32) అనారోగ్యంతో బాదపడుతూ,మనస్థాపానికి గురై గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడగా,కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటినా ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఓప్రవేట్ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.మృతునికి బార్య దివ్య,కుమారుడు,కుమార్తె ఉన్నట్లు తెలిపారు.కాగ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్,బాలాజీ స్వగృహం చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించి అంత్యక్రియల్లో పాల్గొని పాడెను మోశారు.ఈ కార్యక్రమంలో మహా-బాద్ మున్సిపల్ చైర్మెన్ పాల్వాయి రాం మోహాన్‌రెడ్డి,జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి,ఎంపిపి ఎర్రబెల్లి మాదవి,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,ఎంపిటీసి ఫోరం రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య,వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్‌లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రజకుల సమస్యలు పరిష్కరించాలని ఛలో కలెక్టరేట్

కొడకండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:

రజకుల సమస్యల పరిష్కరించాలని కరపత్రాలను మండలకేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. రజకుల సామాజిక భద్రతకై ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు తాడూరి రాములు, మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి దూదిగాని నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రజకుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఈనెల8న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరి ంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రజకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమై ందన్నారు. రజకులకు రజకబీమా, రజక బందు ప్రవేశపెట్టాలని, రుణాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఆస్పత్రులు, విద్యాసంస్థలలో కాంట్రాక్టు వృత్తిపని రజకులకే ఇస్తామని 50ఏండ్లు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి పెన్షన్ అమలు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రజకసంఘం ముఖ్య సలహాదారుడు రెడ్డిరాజుల గురువయ్య, దూదిగాని ఎల్లయ్య, దూదిగాని సంపత్, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతారు

బచ్చన్నపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:

యోగాసనాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతారని సర్పంచ్‌వడ్డెపల్లి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఉచిత యోగా శిక్షణ శిబిరంను అచల యోగా ఫౌండేషన్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. శిబిరంలో మండలంలో ఏర్పాటు చేసినందుకు ఈ ఫౌండేషన్ ారికి కృతజ్ఞతలు తెలిపాయి. అందరు యోగా నేర్చుకోవాలని యోగాసనాల ద్వార సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని గ్రామప్రజలకు పిలుపు నిచ్చారు. ఈఫౌండేషన్‌కు మీకు వీలైన సమయంలో రావాలని వార్డు మెంటర్ గోరి బుచ్చిరాజు ప్రజలను కోరారు. ఫౌండేషన్ సభ్యులు లంగళ్లపత్తి రమేష్ మాట్లాడుతూ ప్రధాని మోడీ కూడా యోగపట్ల ప్రత్యేక శ్రద్ద చూపుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా యోగా మాస్టర్ బి.మల్లేశ్ యోగావలన ఉపయోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు రాజాలాధర్‌స్వామి మహా యోగి శ్రీబ్రహ్మానంద శ్రీధరస్వామి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాపెల్లి శాంతయ్య, నరేష్, మల్లేశ, భిక్షపతి, రమేష్ పాల్గొన్నారు.




## అర్హులకే డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి..

లింగాలఘణపురం, ఆగస్టు5, ప్రభాతవార్త:

లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు అర్హులకు ఇవ్వాలని కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించినట్లు కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం యాదగిరి తెలిపారు. కళ్లెం గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం 30డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం చేపట్టారని, వాటిని నిజమైన అర్హులకే ఇవ్వానలి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా లోన్ పొందిన వారికి, భూములు, స్థలాలు ఉన్నవారికి, ప్రభుత్వం నుంచి ప్లాట్లు వచ్చిన వారికి ఈ డబుల్‌బెడ్‌రూంలు ఇవ్వవద్దని కేవీపీఎస్ జిల్లా నాయకులు గడ్డం యాదగిరి డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రాఘవేంద్రం, కర్ణాకర్, పర్షరాములు, మహేష్, కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



## వర్గీకరణ చేసేదాక బీజేపీ ప్రభుత్వంపై నిరసనలు కొనసాగుతాయి

బచ్చన్నపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:

మండలకేంద్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్రం బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై చేసిన దాడిని ఖండిస్తూ ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాలను ఎస్సీ వర్గీకరణ బిఉల్ల పెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్‌చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలు వుక్రవారం 12వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎంఎస్‌పీ పట్టన ఇన్‌చార్జి అలువాల రాజు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్, ఎంఎస్‌పీ మండల ఇన్‌చార్జి పాకాల కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయంచేయాలని లేనిపక్షంలో మాదిగల తిరుగుబాటు మొదలవుతుం దన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్రె సురేష్, గంధమల్ల పవన్, బావండ్లపల్లిసురేష్, కర్రె సిద్దులు, కర్రె అన్వేష్, అల్వాల శ్రీకాంత్, భావండ్లపల్లి భానుప్రకాష్, కొల్లూరు సందీప్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఎస్టీ హాస్టల్‌కు రోడ్డు సౌకర్యం కలిగించాలి

నర్సింహులపేట, ఆగష్టు 5,ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న ఎస్టీ హాస్టల్‌కు రోడ్డు సౌకర్యం కల్పించాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...విద్యార్ధులు హస్టల్‌కు వెళ్ళాలంటే రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీ వ్ర ఇబ్బందులు పడ్తున్నారని,తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.కెవిపిఎస్ నాయకులు రవి, గౌతమ్,అఖీల్‌తోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## వాటర్‌షెడ్ పనులు పూర్తి చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు5, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎంపికైన మండలంలోని గ్రామాలలో వాటర్‌షెడ్ పనులు పూర్తిచేయాలని జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖగట్టయ్య తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోనే స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 13గ్రామాలను కేంద్రప్రభుత్వం ఎంపికచేసి వాటర్‌షెడ్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో తాటికొండ, జిట్టె గూడెం, కొత్తపల్లి, మీదికొండ, తానేదార్‌పల్లి గ్రామాలలో వాటర్‌షెడ్ నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రారంభించడం జరిగిందన్నారు. మిగిలిన ఎనిమిది గ్రామాలైన కోమటిగూడెం, రంగరాయని గూడెం, అక్కపల్లిగూడెం, ఇప్పగూ డెం, స్టేషన్‌ఘన్‌పూర్, చంద్రతండా, ఛాగల్లు, రాఘవాపూర్ గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పనులు ప్రారంభించాలని వారు కోరారు. వర్షపునీటిని ఒడిసిపట్టడం వలన భూగర్భజలాలు పెరుగుతాయని, తద్వారా రైతుల పంటలకు సాగునీరు పుష్కలంగా అందుతుందనే ఆలోచనతో కేంద్రం ఈ వాటర్‌షెడ్ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. అందులో మన మండలంలోని పలు గ్రామలు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. అందుకు తనవంతు కృషిచేసిన స్థానిక ఎమ్మెల్యే రాజయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా రైతులు వాటర్‌షెడ్‌లను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



## టీచర్‌ను కాపాడిన సర్పంచ్‌కు సత్కారం

బచ్చన్నపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:

మండలంలోని నాగిరెడ్డిపల్లిగ్రామంలో పడమటికేశ్వాపురం సర్పంచ్ గిద్దెల రమేష్, గ్రామసర్పంచ్ భవాని శశిధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం కొలనుపాక వాగులో కొట్టుకపోయిన మహిళ ఉపాధ్యాయురాలును రక్షించినందుకు గాను సర్పంచ్ ధైర్యాన్ని మెచ్చుకుని శాలువాతో సత్కరించారు. పక్కవారు ఏమైపోతే మాకేంటి అనే ఈ సమాజంలో ప్రాణాలకు తెగించి టీచర్‌ను కాపాడడం చాలా గొప్పవిషయం అన్నారు. కార్యక్రమంలో తెరాస గ్రామఅధ్యక్షుడు గొల్లపల్లి మల్లేశం, కారోబాబు, బాబు, బంగారి రవీందర్, ఎల్లారెడ్డి, ఘోరెమియా, బెన్ని,బాబు, ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్ లలిత పాల్గొన్నారు.



# బైక్‌కు కట్టి....నాగటి సాలు పెట్టి

## కలుపు తీతకు ఓ రైతు ప్రయోగం

*గూడూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త*

వ్యవసాయ సాగుకు సంబంధించి చోటు చేసుకుంటున్న విప్లవాత్మక మార్పుల నేపథ్యంలో ఎక్కడో ఒక చోట...ఎవరో ఒక రైతు కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ కూలీల వ్యయాన్ని, యంత్రాల నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అలాంటి సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం...ఇదే కోవకు చెందిన ఓ సంఘటన మండలంలోని గాజులగట్టు గ్రామంలో శుక్రవారం వెలుగు చూసింది. తన పత్తి చేనులో కలుపు తీసేందుకు ఆ గ్రామ రైతు చౌట నర్సయ్య కూలీలతో పని లేని ఓ ఉపాయాన్ని పన్నాడు. కలుపు తీసేందుకు ఉపయోగించే నాగలిని తన ద్విచక్రవాహనానికి కట్టి పత్తి మొక్కల వరసలకు ఇరు వైపులా కలుపు మొక్కలు తీసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టాడు. అయితే నాగలి పారలు కొంచెం పెద్దవి కావడంతో చిన్న వాటి సాయంతో ఆ ప్రక్రియను చేపట్టేందుకు సిద్ధమవుతున్నాడు. అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రస్తుతం తన ప్రయోగం వెంటనే ముందుకు సాగనప్పటికీ ఆ తర్వాత దాని ఫలితాలు బాగానే ఉంటాయని అంటాడు ఆ రైతు నర్సయ్య. గాజులగట్టు శివారులోని తన రెండెకరాల చెలకలో నర్సయ్య ప్రత్తి సాగు చేస్తున్నాడు. అయితే ప్రత్తి పంటలో కలుపు తీసేందుకు కూలీల అవసరం లేకుండా ఎలా చేయాలన్న దానిపై చేసినాలోచన ఫలితమే ఆయన చేపట్టిన ఈ ప్రక్రియకు కారణం. తన రెండెకరాల చెలుకలో కలుపు తీయాలంటే నలుగురు కూలీలను పెట్టినా అది పూర్తి కావడానికి వారం రోజులు పడుతుందని, తాను చేసిన ఆలోచనకు ఇద్దరు వ్యక్తులు, ది ్వచక్రవాహనం ఉంటే రెండు రోజుల్లో రెండకరాల కలుపు పూర్తి చేయవచ్చని నర్సయ్య తెలిపాడు. దీని వల్ల కూలీల కోసం వెతుకులాట...నాగటి ఎడ్ల కోసం ప్రయత్నం...ఇలాంటివి ఏమీ ఉండవని...పని కాలం కూడా తక్కువగా తీసుకుంటుందని నర్సయ్య తెలిపాడు. అతను చేపట్టిన ఈ ప్రయోగం మంచి ఫలితాలను ఇవ్వాలని ఆశిద్దాం.



## ప్రజల కొరకు కష్టపడే నాయకుడు కెసిఆర్

*గూడూరు, ఆగష్టు 5, ప్రభాతవార్త*

ప్రజల కొరకు నిరంతరం శ్రమపడే నాయకుడు కెసిఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని తీగలవేణి శివారు బాల్యానాయక్ తండాలో ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం ఆయన శంకుస్థాసన చేసారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ తాను గతంలో ఈ తండాను సందర్శించిన సమయంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీని నెరవేరు స్తున్నట్లు తెలిపాడు. ఇళ్ల నిర్మాణాల పనుల ప్రగతిని వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు కాసిం, సర్పంచ్ వేం శైలజమోహన్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ముక్క లక్ష్మణ్‌రావు, తులసీరాం, సంపత్‌రావు, కటార్‌సింగ్‌లతో పాటు పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తే సహించేదిలేదు

*గార్ల, ఆగష్టు5 ప్రభాతవార్త:*

అటవిహక్కుల పరిరక్షణ పేరుతో అటవీహక్కులను నిర్వీర్యం చేసి అటవి భూములను కార్పోరేట్ కంపేనీలకు కట్టబెట్టాలని కేంద్రప్రభుత్వం పూనుకుంటే సహించేది లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఆదివాసీ వారోత్సవం పిలుపులో భాగంగా మండల పరిధి మద్దివంచ గ్రామంలో పార్టి ఆద్వర్యంలో చేపట్టిన ర్యాలిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ మహిళ ద్రౌపదిముర్మును అత్యన్నత రాష్ట్రపతి పదవికి ఎంపిక చేసి గొప్పగా చెప్పుకుంటున్న ప్రధాని నరేంద్రమోడి ఆదివాసీ రక్షణ చట్టాలను కార్పోరేట్ సంస్థలకు అనుగుణంగా సవరించి ఆదివాసీలకు, దేశానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. యేండ్ల తరబడి పోడును సదునుచేసుకొని సేద్యం చేసుకుంటు జీవనం సాగిస్తున్న ఆదివాసీలను అడవిల నుండి వెళ్ళగొట్టి, అటవి భూములను ప్రవేటు కంపేనీల పరం చేయాలనే అటవిహక్కుల సంరక్షణ నియమాలు 2022ను తీసుకోచ్చారన్నారు. చట్టాల సవరణను వ్యతిరేకిస్తు ఆగష్టు1 నుండి9 వరకు గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. సదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న అటవి హక్కుల చట్టాన్ని కాపాడుకోవడానికి ఆదివాసీలు, గిరిజనులు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో మద్దివంచ సర్పంచ్ కుషినిబాబురావు, నాయకులు గౌని భద్రయ్య, చిర్ర పాండురంగ, ముండ్ల రాంగారావు, గౌని మల్లేశం, మహబోలి, గుంషా, కట్టెబోయిన వెంకటేశ్వర్లు, రాగంరోషయ్య, షబ్బీర్, చిర్రనాగేష్, చల్లామల్లేష్, మారుతి శ్రీరాములు, మునగాల మహేష్, తదితరులున్నారు.



## కొనసాగుతున్న విఆర్ఏల నిరవధిక సమ్మె

*గార్ల, ఆగష్టు5 ప్రభాతవార్త:*

సమస్యలను పరిష్కరించాలని కోరుతు విఆర్ఏల జెఏసి పిలుపు మేరకు విధులను బహిష్కరించి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతుంది. రెవిన్యూ గ్రామసేకుల నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజు టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అద్యక్షులు గుగులోత్ లక్ష్మణ్ నాయక్ దీక్షశిభిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గత12రోజులుగా విధులను బహిష్క రించి నిరవధిక సమ్మె చేపట్టిన ప్రభుత్వం సమస్య లను పరిష్కరించాలని ముందుకు రావడం లేదని, ఇది దుర్మార్గమైన చర్యని ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హమీలను నెవేర్చాలని న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడలా ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటాలకు అండగా నిలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో పిఎస్ పిటిఎఫ్ మండల అద్యక్షులు శివాజీ, వర్కింగ్ ప్రసిడెంట్ ఎల్.రవి, యూత్ ప్రసిడెంట్‌నాగేష్, ఇండియన్ సిటిజన్ ఫోరం మోహన్, విఆర్ఏల మండల అద్యక్షులు వెంకన్న, ఉపాద్యక్షులు భూక్య వెంగళరావు, విఆర్ఏలు ముత్తయ్య, భూక్యశ్రీను, ఏసుమల్లశ్రీను, అనిల్, సత్య నారాయణ, నాగేశ్వరావు, చంటి, రాము, సులోచన, మౌనిక, వెంకటలక్ష్మీ, కాంతమ్మ, రవి, పాష, నాగమ్మ, నరేందర్, రాంబాబు, నాగరాజు, తదితరులున్నారు.







## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

*గార్ల, ఆగష్టు5 ప్రభాతవార్త:*

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్సై రవీందర్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జిల్లా



ఎస్పి శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో వాహనాల తనిఖీ చేస్తు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని, రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేయరాదన్నారు. ద్విచక్రవాహనంపై ఇద్దరికి మించి ప్రయాణం చేయరాదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, ఫోన్‌లో మాట్లాడుతు వాహనాలను నడపరాదని, నిబంధనలు పాటించి పోలీస్ వారితో సహకరి ంచాలని సూచించారు. వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్యూరెన్స్, తదితర దృవపత్రాలను వాహనదారులు కలిగి ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలను నడపటానికి ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడిపితే చట్టరిత్య నేరమని, నడుపుతు రెండవ సారి పట్టుబడితే వాహనాన్ని సీజ్‌చేసి వాహన యజమాని గాని తల్లిదండ్రులకు జరిమాన విధించి కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పోలీస్‌సిబ్బంది సిరాజ్ పాష, ప్రసాద్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు

*కేసముద్రం, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

మండలంలోని కోమటపల్లి గ్రామ శివారు పాత తండలో పత్తి, మిర్చి పంటలను వ్యవసాయాధికారి వెంకన్న, ఉద్యానవన అధికారి అరుణ్



శుక్రవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు అసాంపేట పురుగుల మందును పిచికారి చేయాలన్నారు. అలాగే వర్షాలు పడుతున్న దృష్ట్యా పాలిపీడ్ అనే మందును వాడాలని సూచించారు. పంటలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పిస్తున్న చైర్మన్ మర్రి నారాయణరావు

*కేసముద్రం, ఆగష్టు 05, ప్రభాతవార్త:*

కేసముద్రం స్టేషన్ పట్టణ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ తల్లి వెంకటనర్సమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణ రావు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకు మార్, వార్డు సభ్యులు వెంకన్న, వెంకటేశ్వర్లు, ఆనందం, తరాల వెంకన్న, బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఆయూష్ ఆరోగ్య కర దీపికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**జనగామ టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:**
ఆయుష్ ఆరోగ్య కరదీపికను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుర్వేద యోగ హోమియోపతి యునాని వంటి వైద్యవిధానాలపై సమగ్రంగా కరదీపికలో వివరించి ఉన్నందున ప్రతీ ఒక్కరు అవగాహన పరుచుకుని సరైన వైద్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ ధర్మరాజు, డాక్టర్ రమేష్, డాక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**
జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని, ఎక్కువ మెడికల్ క్యాంపులలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలపై వైద్యాధికారులు, ఎంపీడీవోలతో సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయితీలో ప్రజలకు వైద్యసేవలు అందే విధంగా క్యాంపులు ఏర్పాటుచేయాలని ఒకరోజు ముందుగానే ప్రజలకు తెలియపర్చాలన్నారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు, స్పెషల్ గ్రూపు సభ్యులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు క్యాంపులలో పాల్గొనేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకొని కీటకాల ద్వారా వచ్చే వ్యాధుల నివారణ కొరకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు మాస్కులు, శానిటైజర్, భౌతికదూరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాయిబాబా, వైద్యులు అంబరీష, మండల పంచాయితీ అధికారులు, తదితరులు ఉన్నారు.



## ఖాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కేటాయించాలి

**-రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**

**వరంగల్, ఆగస్టు 05, ప్రభాతవార్త**
రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తెలంగాణలోని ఖాజీపేటకు కేటాయించాలని పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ప్రస్తావించాడు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ గతంలో అనేక మార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాడని పార్లమెంట్ సభాపతికి విన్నవించాడు. కోచ్ ఫ్యాక్టరీ విషయంలో టీఆర్ఎస్ పార్టీ తరుపున వినతులు, నిరసణలు చేసినట్లు తెలిపారు. తెలంగాణకు ఈ విషయంలో అన్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఆలోచించి తెలంగాణ ప్రజలకు ఉద్యోగ అవకాశాలతో పాటు జీవన భుక్తి కల్పించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో కోచ్ ఫ్యాక్టరీ కేటాయించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజలకు అవకాశాలు కలిసి వస్తాయని ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర కోరారు.

## పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్త

**కురవి, ఆగస్టు 05, ప్రభాతవార్త:**
మండలంలోని పత్తి, మిర్చి పంటలను కెవికె మల్యాల శాస్త్రవేత్త రాంబాబు శుక్రవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన పత్తి, మిర్చి పంటను రసం పీల్చే పురుగులు ఆశించకుండా చీడపీడల నివారణకు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను, సూచనలను పాటించి యాజమాన్య పద్దతుల ద్వారా సాగుచేసుకున్నట్లైతే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె మల్యాల శాస్త్రవేత్త జలేంధర్, ఏఈవో పున్నమి, కళ్యాణ్, రైతులు ఎక్కేటి నాగమణి, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మత్తడి నీటితో పంట నష్టపోతున్నాం

**రామప్ప చెరువు మత్తడి లోతు పెంచవద్దు**

**చెరువు మత్తడి వద్ద నిరసన తెలిపిన రైతులు**

**వెనుదిరిగిన నీటిపారుదల ఈఈ, డీఈ, తహసీల్దార్**



**వెంకటాపూర్, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
రామప్ప చెరువు మత్తడి లోతును పెంచవద్దని పాలంపేట, రామాంజపూర్, లక్ష్మీదేవిపేట, నారాయణగిరి పల్లె, వెళ్తుర్ల పల్లి, నల్లగుంట గ్రామాల రైతులు సుమారు 200 మంది శుక్రవారం ఆందోళన చేపట్టారు. రామప్ప మత్తడి లోతును పెంచుతున్నారనే సమాచారంతో రైతులు పెద్ద ఎత్తున రామప్ప చెరువు మత్తడి వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. మత్తడి లోతును పెంచితే చెరువులోని వరద నీరు బయటికి వచ్చి మోరంచ వెంట ఉన్న పంట పొలాల వరినాట్లు నీటిలో మునిగి పోయి నష్టపోతామని రైతులు ఆవేదన చెందారు. అలాగే మత్తడి నీటి ఉధృతికి కాలువలకు గండ్లు పడి తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని వారు అధికారులతో తెలిపారు. మోరంచలు, పంట కాలువలు పూడిక మట్టితో నిండి పోయాయని, వాటిలో పూడిక తీయాలని, కాలువలను పక్కాగా మరమ్మతులు చెయాలని వారు అధికారులను కోరారు. ఇవేమి పనులు చేయకుండా మత్తడిని లోతు, వెడల్పు చేస్తే వేలాది ఎకరాల పంట నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు ఆవేదన చెందారు. అక్కడికి వచ్చిన నీటి పారుదల ఈఈ వెంకటకృష్ణా రావు, డీఈ రవీందర్, తహసీల్దార్ మంజులతో మత్తడిని లోతు చేయడానికి ఉత్తర్వులు చూపించాలని రైతులు అడగ్గా వారు ఎలాంటి ఉత్తర్వులు లేవని తెలిపారు. గత రెండేళ్ల నుండి రామప్ప మత్తడి వరద నీటి కారణంగా వేలాది ఎకరాలు పంట నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన అధికారులు ఈ విషయాన్ని కలెక్టర్, నీటిపారుదల సిఈ దృష్టికి తీసుకెళతామని రైతులతో చెప్పి వెళ్లి పోయారు. ఈ నిరసన కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్, బుర్ర సమ్మయ్య, తండ రమేష్, సర్పంచులు మందల సుచరితా శ్రీధర్ రెడ్డి, డోలి రజిత శ్రీనివాస్, బొజ్జ జగన్మోహన్ రావు, తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాశ్, గట్టు కుమార స్వామి, రైతులు వీరమల్ల శ్రీనివాస్, కారుపోతుల యాదగిరి, బండి శ్రీనివాస్, కోల శ్రీనివాస్, అంతటి రాము, బైరెడ్డి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలే పుట్టిన బిడ్డకు శ్రీరామ రక్ష

**డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య**

**ఆసుపత్రి సూపరిండెంట్ డా. జగదీశ్వర్**



**ములుగు, ఆగస్టు 5, ప్రభాతవార్త :**
తల్లి పాలే బిడ్డకు శ్రీరామ రక్షని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపతి సూపరిండెంట్ డా. జగదీశ్వర్ అధ్యక్షత వహించగా డా. అప్పయ్యతో పాటు గైనకాలజిస్టు డా. ఆయేషా లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు పట్టించాలని, ప్రధానంగా ముర్రు పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఆరు నెలల వరకు తల్లి పాలు అమృతం లాగా పనిచేస్తాయని, రోగ నిరోధక శక్తి పెంచుతాయని అన్నారు. డా. అయేషా మాట్లాడుతూ గర్భిణీలు ముర్రుపాలు, తల్లి పాల గురించి అవగాహన కల్గి ఉండాలని, ముర్రు పాలు కొలెస్ట్రాల్ కలిగి ఉంటాయని అన్ని రకాల రోగ నిరోధక శక్తిని బిడ్డకు ఇస్తాయని రెండు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లి పాలు పట్టవచ్చునని ఆమె పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు సప్లిమెంటరీ ఫుడ్ అదనపు ఆహారంగా ఇవ్వాలని, ఇంట్లో పప్పులు, బియ్యం గింజలు తదితర వాటితో తయారు చేసు కోవాలని, పుట్టిన బిడ్డకు ఇవి ఎదు గుదలకు ఉప యోగపడతాయని తెలిపారు. తల్లి పాలతో రోగని రోధక శక్తితో పాటు మానసిక ఎదుగుదల ఉంటు ందని అన్నారు. తల్లికి కుటుంబ నియంత్రణ సౌల భ్యం కలుగుతుందని వెంటనే కాన్పు రావడం నిరో ధం అవుతుందని, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుం డి మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, గర్భ సంచి సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటా యని అన్నారు. సాధారణ ప్రసవం మంచి దని దాని వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉం టారని తెలి పారు. కాగా డా. అప్పయ్య గర్భిణీ స్త్రీ అల్లి గూడెం నుండి స్రవంతి రాగా తల్లిపాల ప్రాము ఖ్య త గురించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో డెమో తిరుప తయ్య, సంపత్, భా స్కర్, సి ఎస్ దుర్గారావు, ఆసుపత్రి సిబ్బంది, రాయిని గూడెం నుండి వచ్చిన ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్నెపెల్లి కల్లుమండవలో కారు ప్రత్యక్షం

**మల్లారెడ్డి హత్యకు వాడిన కారు ఇదేనా..?**

**విచారణ చేస్తున్న పోలీసులు**

**నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త**



మండలంలోని లక్నెపెల్లి గ్రామశివారు వరంగల్ ప్రధాన రహదారి పక్కన కల్లు మండువ షెడ్ వద్ద ఓ కారు ప్రత్యక్షమై రెండు రోజులుగా అక్కడే దర్శనమిస్తుంది. కాగా గురువారం ఉదయం ఇట్టి కారు విషయమై పోలీసులకు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది కల్లు మండువ వద్దకు వచ్చి కారును పరిశీలించి కారును ఇక్కడ ఎవరు వదిలి వెళ్లారు. ఎందుకు వదిలి వెళ్లారు. తెలియాల్సిన పరిస్థితి ఉండటంతో ఎవరైనా కారుకోసం వస్తారేమోనని గురువారం రాత్రి, శుక్రవారం సైతం పోలీసులు వారి వద్దనే ఉన్నారు. ఇదిలా ఉండగా ఆగస్టు 1 సాయంత్రం ములుగు మండలం అడవిమల్లంపల్లి సమీపంలో పందికుంట వద్ద జరిగిన మాడ్గుల మల్లారెడ్డి హత్యకు వాడిన కారు ఇదే కావచ్చు అనే సందేహాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డిని హత్య చేసిన దుండగులు అక్కడి నుంచి వేరే ఏదైన గ్రామంలో తల దాచుకున్నారా? లేక హత్య కోసం వాడిన కారులో నేరుగా లక్నెపెల్లి వద్దకు వచ్చి కారును ఇక్కడ వదిలి వెళ్లారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. టిఎస్25టి2512 నెంబర్ గల తెల్లకారు ముందు భాగన నిత్య అనే పేరు ఇంగ్లీషులో రాసి ఉంది. గత రెండు రోజులుగా కారు కోసం ఎవరు రాకపోవడంతో హత్యకు వాడిన కారు ఇదే అయి ఉండవచ్చనే అనుమానాలను పోలీసులు వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డి హత్యను చేదించడం కోసం ములుగు పోలీసులు ఇప్పటికే నర్సంపేటకు చెందిన కొంత మందిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వారి విచారణలో హత్య చేసిన దుండగులు దొరికితే వారితో పాటు కారు డ్రైవర్‌ను సైతం అదుపులోకి తీసుకొని వెలిముద్రల ఆధారంగా కారు నడిపిన వ్యక్తిని గుర్తించి కారును స్వాధీనం చేసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. గత రెండు రోజులుగా కారు అక్కడే ఉండటంతో లక్నెపెల్లి గ్రామస్తులతో పాటు ప్రధాన రహదారి గుండా నర్సంపేట వరంగల్ ప్రధాన రహదారి గుండా వచ్చిపోయే ప్రయాణికులు కారును చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.